## క్విస్ కళాశాలలో మహిళలకు, విద్యార్థినులకు పోటీలు

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఉమెన్స్ డే సందర్భంగా నిర్వహ జేఎన్ టీయూ కే ఆధ్వర్యంలో కార్యక్రమం ఆకట్టుకున్న ఉపాధ్యాయుల, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు మార్చి 8న ఉమెన్స్ డే పురస్కరించుకుని జేఎన్ టీయూ కాకినాడ ఆధ్వర్యంలో విద్యార్థినులకు, మహిళా ఉపాధ్యాయురాళ్లకు శనివారం వివిధ పోటీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లాకు సంబంధించి క్విస్ కళాశాలలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. పాటలు, డ్యాన్స్, మ్యూజికల్ ఛైర్స్, కోకో, ఉపన్యాసం, చదరంగం పోటీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో జేఎన్ టీయూ కాకినాడ పరిధిలో ఉన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ గాయత్రి దేవి తెలియజేశారు. మహిళల గురించి, వారి అభివృద్ధి గురించి, ఉమెన్స్ డే



గురించి విద్యార్థులు అద్భుతంగా వివరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సామాజిక కార్యకర్త సాధినేని యామిని శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మహిళల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. మన దేశ చరిత్రలో ఎంతోమంది గొప్ప గొప్ప రాణులు ఉన్నారని, ఎంతోమంది గొప్ప మహిళలు చాలా త్యాగాలు చేశారని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కల్చరల్స్ డీన్ నవనీత కృష్ణన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ గాయత్రి దేవి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాంధీ ఈ టెక్నో స్కూల్లో సైన్స్ డే వేడుకలు

**- అబ్బుర పరిచిన విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు**

**- తిలకించిన కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**





నగరంలోని మంగమూరు డొంకలో ఉన్న గాంధీ ఈ టెక్నో స్కూల్లో సైన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో కరస్పాండెంట్ అళ్ళ శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథిగా గణిత ఉ పాధ్యాయులు శివ ప్రసాద్ హాజరై సైన్స్ ప్రదర్శనలను తిలకించారు. విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కరస్పాండెంట్ అళ్ళ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థుల్లో మేధా శక్తి పెరగాలన్నారు. ఆ దిశగా విద్యార్థులకు నైపుణ్యతను అందిపుచ్చుకునేలా మా ఉపాధ్యాయ బృందం బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా విద్యా బోధన మా ప్రత్యేకత అన్నారు. విద్యార్థి దశ నుండే వారికి జ్ఞాపక శక్తి, మేధస్సును పెంచే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెన్త్ ఇన్చార్జి ఉమ దేవి, ఉపాధ్యాయులు నరసింహారావు, రాజు, జోషి, వెంకటేష్, ఉపాధ్యాయురాళ్లు శైలజ, సుబ్బలక్ష్మీ, నాగమణి, ప్రియాంక, శ్రావణి, భారతి, రమాదేవి, శ్వేత, శ్రీలత, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఉన్నత స్థాయికి రావాలి

**- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ బి.పద్మావతి**

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ప్రస్తుతం విద్యావసతులు అనేక రకాలుగా ఉన్నాయి కాబట్టి ఈ అవకాసాలను ఉపయోగించు కొని ఆడపిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని, అత్యున్నత పదవులు పొందే అవకాశాలు ఉన్నాయని కాబట్టి అందరూ కష్టపడి కృషి చేసి ఉన్నత ఫలితాలు పొందాలని తిశి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ బి.పద్మావతి కోరారు. శనివారం ఒంగోలు లోని బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ ఈ పరీక్షల సమయంలో ఆరోగ్యం కాపాడుకుంటూ జాగ్రత్తగా చదవాలని పూర్తి ఆరోగ్యాన్ని పొందాలని పరీక్షలు బాగా రాయాలని కోరారు. అలాగే ఆడపిల్లలందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను నిరంతరం పరిశీలిస్తూ ఎవరు తెలియని వ్యక్తులు ఎలాంటి ఆహార పదార్థాలు ఇచ్చిన తీసుకోరాదని, కొత్త వ్యక్తులతో మాట్లాడతరాదని జాగ్రత్తగా ఉండాలని కోరారు. పాఠశాల హెచ్ఎం జి కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు భరతనాట్యం, డాన్సులు పాటలతో కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ఆనందంగా ముగిసింది.

## నారాయణ సిఓ ఒలంపియాడ్ స్కూల్ నందు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



స్థానిక లాయర్ పేట లోని నారాయణ సిఓ ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం అత్యంత ఘనంగా సైన్స్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు తాలూకా సిఐ కె. అజయ్‌కుమార్, ప్రకాశం జిల్లా నారాయణ స్కూల్స్ ఏజిఎం నర్రావుల పెద్దిరెడ్డి, నారాయణ సి ఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసినటువంటి ఎనర్జీఫిజిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ కెమిస్ట్రీ, అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రీస్ బయాలజీ, ట్రాఫిక్ అండ్ ఎడ్యుకేషన్ సోషల్, మ్యాథమెటిక్స్ మోడలింగ్ మ్యాథ్స్, లిటరేచర్ ప్రయోగాలను ఒక్కొక్కటిని ఎంతో క్షుణ్ణంగా పరిశీలించి, చూసి విద్యార్థులను అడిగి మరి తెలుసుకున్నారు. అలాగే మన దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషధారణలో ఉన్నటువంటి విద్యార్థిని



విద్యార్థులను పలకరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నారాయణ సి ఓ పాఠశాలలో విద్యార్థులకు చదువులతో పాటు వారిలో అంతర్గతంగా దాగి ఉన్నటువంటి సృజనాత్మకత అంశాలను వెలికితీయడంలో ఈ నారాయ ణ సీ ఓ అండ్ ఒలంపియాడ్ పాఠశాల ముందంజలో ఉంటుందని అలాగే ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఈ పాఠశాల ప్రిన్సిపాల్ కృషి ఎంతో హర్షణీయమని సిఐ కె అజయ్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక విలువలను, దేశభక్తిని పెంపొందించుకోవాలి అని క్రమశిక్షణను అలవర్చుకోవాలని ప్రత్యేకించి విద్యార్థులకు సీఐ కె అజయ్‌కుమార్ సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి అందరికి సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణస్కూల్స్ ఏజియమ్ పెద్దిరెడ్డి, ప్రిన్సిపల్ సయ్యద్ నాగూర్ వలి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 48, 49 డివిజన్లోని అర్హులకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పెన్షన్లను అందచేశారు. ఈ కార్యక్రమలో కలెక్టర్ పాటు, నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, ఆర్‌డిఓ లక్ష్మీప్రసన్న, 49వ డివిజన్ కార్పొరేటర్ గుర వయ్య, 48 డివిజన్ కార్పొరేటర్ వేమూరి మాల్యాద్రి భవాని, ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## బెల్టు జోరు.. రోడ్డు పక్కనే

# తాగుతూ.. తూగుతూ..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో మద్యం బెల్టు షాపులు ఊరూరా విచ్చలవిడిగా సాగుతున్నాయి. బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి జిల్లా ఎక్సైజ్ అధికారుల వరకు హెచ్చరిస్తున్నప్పటికి యధేచ్ఛగా పుట్ట గొడుగుల్లా బెల్టు షాపులు ఊరూరా ఏర్పాటు అవుతున్నాయి. నిబంధనలను తుంగలోకి తొక్కి పుట్టగొడుగుల్లా మరో వైపు బెల్టు షాపులకు అమ్మకాలు చేసిన వైన్ షాపు లైసెన్సులను రద్దు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీ చేసిన అవేమి పట్టించుకోకుండా బెల్టుషాపుల నిర్వాహకులకు సిండి కేటు మద్యం దుకాణ దారులు పూర్తిగా సహకరించడంతో ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది. పర్యవేక్షణ చేయాల్సిన ఎక్సైజ్ పోలీసు అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడంతో సిండికేటు వ్యాపారులు గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వహణను ప్రోత్సహిస్తున్నారు. లైసెన్సు దుకాణాల్లో మద్యం అమ్మకాలు చేయాల్సి ఉండగా వచ్చిన స్టాక్ వచ్చినట్టే బెల్టు షాపులకు బాహాటంగానే తరలిసున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులకు లక్షల రూపాయలకు వేలం పాటలు వేసి బెల్టు షాపుల నిర్వహకులు చేజిక్కించుకుంటున్నారు. ఇటీవల మద్యందారులు బాటిల్ మీద రూ.10లు పెంచితే క్వాటర్‌కు పది రూపాయలు, ఆఫ్‌కు రూ.20వేలు, ముప్పావుకి రూ.30లు, ఫుల్ బాటిల్‌కు రూ.40వేలు వంతున బ్రాంది షాపుల వారు తీసుకుంటున్నా ఎక్సైజ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారు. బెల్టు షాపుల ముసుగులో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటంతో అనేక మంది మద్యం మత్తులో మునిగితేలుతున్నారు. బహిరంగ మద్యం సేవనంపై ఇటీవలడ్రోన్స్ ద్వారా పర్యవేక్షించి కేసులు నమోదు చేసినా క్షేత్ర స్థాయిలో మందుబాబుల ఆగడాలు



రోజు రోజుకి మితిమీరి పోతున్నాయి. ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు మద్యం విక్రయించినా బెల్టు షాపులు నిర్వహించినా ఐదు లక్షల వరకు జరిమానా, రెండో సారి పట్టుబడితే మద్యం షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. జిల్లాలో 171 మద్యం దుకాణాలు ఉండగా తాజాగా మరో 17 దుకాణాలు కల్లుగీత కార్మికులకు కేటాయించారు. మద్యం అమ్మకాలు పెంచుకుని జేబులు నింపేందుకు వ్యాపారులు అడ్డదారులు దొక్కుతున్నారు. సమయ పాలన పాటించడం లేదు. మద్యం దుకాణాలు ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా అనేక ప్రాంతాల్లో సమయ పాలన కానరావడంలేదు. తెల్లవారుజాము నుంచే విక్రయాలు కొనసాగుతున్నాయి. మద్యం దుకాణాల వద్ద కూల్ డ్రింక్ షాపుల ముసుగులో అనధికారికంగా ఏర్పాటుచేసిన పర్మిట్ రూమ్‌లు, మినీ బార్లను తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల దుకాణాల ముందే మద్యసేవనం చేయిస్తున్నారు. నగరం నుంచి పట్టణాల నుంచి, గ్రామాల వరకు బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. బెల్టు షాపుల్లో యధేచ్ఛగా విక్రయాలు సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు మొక్కుబడి చర్యలకే పరిమితం అయ్యారు. అడపాదడపా దాడులు చేస్తూ సరిపెట్టుకుంటున్నారు. బెల్టుకు మద్యం ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు సరఫరా చేశారనే మూలాల్లోకి వెళ్లడం లేదు. అధికారులు మాత్రం పట్టుబడిన మద్యం బాటిళ్లపై లేబుళ్లు ఉండకపోవడంతో ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాల్సిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు మొక్కుబడి చర్య లకు పరిమితం అవడం ఎనుక వ్యాపారులతో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందాలే కారణం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాల్సి ఉంది.

## మహిళలందరూ ఆర్థిక స్వావలంబన సాధించాలి







**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**ఒంగోలు, ప్రభాతవార్త**

మహిళలందరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద్భంగా శనివారం నుంచి వారం ఓజుల పాటు జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడానికి అధికార యంత్రాంగం పలు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రిమ్స్ వరకు సాగింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు మహిళల హక్కులు, సాధికారితపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ హేనా సుజన్, డీసీపీఓ దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీ మణులకు రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**బల్లికురవ, మార్చి 1, ప్రభాతవార్త**



రంజాన్ ఎంతో పవిత్ర మాసమని, నెల రోజులు నిష్టగా చేసే ఈ ఉపవాస దీక్షలకు ఎంతో ప్రాధాన్యం ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజక వర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు శనివారం ఆయన రంజాన్ మాస ప్రారంభదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాసం ఆధ్యాత్మికమైనదే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అసత్యాలకు, దూషణలకు దూరం గా ఉండటం, దయాగుణం, భగవంతుని ఆశీస్సులు తప్పక లభిస్తాయని గొట్టిపాటి అన్నారు. ఇవే లక్షణాలు అలవర్చుకొని జీవితమంతా కొనసాగించేందుకు రంజాన్ స్ఫూర్తినిస్తుందని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## ఫుడ్ పాయిజన్ కాదు.. వైరల్ ఫీవర్

**- ఎంపీ కృష్ణ ప్రసాద్**

**- అస్వస్థతకు గురైన నర్సింగ్ విద్యార్థిని పరామర్శించేందుకు వచ్చిన వైనం**

**- చికిత్స చేయించుకొని అపాటికే వెళ్లిన విద్యార్థులు**

**చీరాల టౌన్, మార్చి 1, ప్రభాతవార్త**

నర్సింగ్ విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని సమాచారం రావడంతో విద్యార్థులను పరామర్శించేందుకు హాస్పిటల్‌కి వచ్చానని అయితే అది ఫుడ్ పాయిజన్ కాదు వైరల్ ఫీవర్‌తో అస్వస్థకు గురయ్యారని వైద్యశాల వైద్యులు తెలిపారని ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక చీరాల ఏరియా వైద్యశాలకు ఆకస్మికంగా వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా తాను చీరాలకు వచ్చానని, అయితే పంపిణీ అనంతరం తిరిగి వెళ్తున్న నేపథ్యంలో ఏరియా వైద్యశాలలో ఫుడ్ పాయిజన్‌తో నర్సింగ్ విద్యార్థులు చికిత్స పొందుతున్నారని తెలిసి హుటా హుటీన హాస్పిటల్‌కు చేరుకున్నా అన్నారు. అయితే తనకు వచ్చిన సమాచారంకు వాస్తవానికి పూర్తిభిననంనగా ఉందిన దండుపాటిలో ఉన్న ఓ నర్సింగ్ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలకు వైరల్ ఫీవర్ రావడంతో కళాశాల నిర్వహకులు ఇతర విద్యార్థినీలను కూడా ముందస్తుగా జాగ్రత్తగా హాస్పిటల్‌కు వైద్య చికిత్స నిమిత్తం తీసుకురావడం జ రిగిందన్నారు. ఈ తరుణంలో కొంతరు విద్యార్థినీలు అప్రెంటిస్ లో భాగంగా వైద్యశాలలో శిక్షణ పొందేందుకు ఒకే వ్యాన్‌లో వచ్చారని, అనంతరం అనారోగ్యంతో ఉన్న విద్యార్దినీలకు ఎమర్జెన్సీ వార్డులో చికిత్సను వైద్యులు అందించారన్నారు. ఆ విషయంపై సూపరింటెండెంట్ డాక్టర్



సుభాషినితో, చికిత్స అందించిన వైద్యులతో కూడా చర్చించానని, విద్యార్థినీలు జ్వరంతో మాత్రమే వచ్చారు కాని ఇలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని తనకు తెలిపారన్నారు. విద్యార్థినీలను పరామర్శించేందుకు రాగాఆ పాటికే వారు చికిత్స పొంది హాస్టల్‌కు వెళ్లిపోయారని అయినప్పటికి ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ గోపాలకృష్ణలను నర్సింగ్ కళాశాల వెళ్లి పూర్తి సమాచారం తెలసుకొని ఆదేశించటం జరిగిందన్నారు. ఎంపీ ఆదేశాల మేకు ఆరనఈడో తహశీల్దార్ హాస్టల్‌కు చేరుకుని విద్యార్థినీలను విచారించగా వైరల్ ఫీవర్‌తో మాత్రమే హాస్పిటల్‌కు వెళ్లమని తమకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాలేదని స్పష్టం చేశారు. అయినప్పటికి విద్యార్థులు తాగే మంచినీటిని, భజన శాలను కూడా పరిశీలించామని అంతా సక్రమంగానే ఉందని అధికారులు తెలిపారు. ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, చీరాల తహశీల్దార్ గోపికృష్ణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలులో రాత్రివేళల్లో శానిటేషన్‌పనులు ప్రారంభించిన మేయర్, కమిషనర్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో నగర పాలక సంస్థ తరపున ఇకనుండి ప్రతిరోజు రాత్రి పూట శానిటేషన్ విధులను నిర్వహించనున్నట్లు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్, మేయర్ గంగాడ సుజాత శనివారం రాత్రి సానిటేషన్ వర్కర్లకు హాజరువేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాతలు సూచనలు మేరకు రాత్రి పూట శానిటేషన్ విధులకు 30 మందిని నియమించటం జరిగిందని, వీరిని 5 గ్రూపులుగా విభజించి నగరంలో గల ప్రధాన రహదారులను రాత్రిపూట శుభ్రపరిచేవిధంగా ఆదేశాలు ఇచ్చినట్లు కమీషనర్ తెలిపారు. అదే విధముగా కొత్తగా నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగంలో చేరిన రోడ్ స్వీపింగ్ మెషిన్‌లను కూడా ఉపయోగించటం జరుగుతుందన్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మన ఒంగోలు నగరంలో గల ప్రతి ప్రధాన రహదారి శుభ్రంగా ఉంచేందుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల సూచనల మేరకు రాత్రి పూట శానిటేషన్ పనిని మళ్లీ పునః ప్రారంభించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావుతో పాటు మేయర్ గంగాడ సుజాత, అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, సూపర్వైజర్ పిచయ్య, 5 శానిటరీ డివిజన్ ఇన్స్పెక్టర్, 32 శానిటరీ వర్కర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ డైరీ ఆవిష్కరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ డైరీ 2025ను శనివారం కలెక్టర్ కార్యాలయంలో సంఘ నాయకులు ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి వరకుమార్, సహాధ్యక్షులు మసూద్ అలీ, ఒంగోలు టౌన్ కార్యదర్శి మోటా శ్రీనివాసరావు, ఏసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస యాదవ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**దొనకొండ,మార్చి 1,ప్రభాతవార్త**



టెన్త్ క్లాస్ విద్యార్థులు వారి యొక్క ప్రీఫైనల్ రిజల్ట్స్ మరియు వారు ఏ విధంగా చదువుతున్నారు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ఎగ్జామ్స్ నందు ప్రతి ఒక్కరు మంచి మార్కులు సాధించే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు వసతి గృహ సంక్షేమ అధికారికి జిల్లా బిసి సంక్షేమ అధికారి వారు ఎం.అంజలి సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాసులు గారు అలాగే వసతి గృహ సంక్షేమాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు .స్వచ్ఛ ఆంధ్ర పాలసీ కింద టాయిలెట్స్ బీసీ బాలికల హాస్టల్ కి 8 టాయిలెట్స్ మంజూరయ్యాయి

# స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**సింగరాయకొండ,మార్చి 1,ప్రభాతవార్త**



బిసి, ఈ డబ్ల్యూ ఎస్ రుణాలు కు అర్హత పొందిన లబ్ధిదారులు స్వయంఉపాధి రుణాలును సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈ.డి ఎం.వెంకటేశ్వర్లు చెప్పారు. శనివారం ఎంపీడీవో జయమణి, కెనరా బ్యాంక్ మేనేజర్ జి.రామాంజనేయులు, యూనియన్ బ్యాంక్ మేనేజర్లతో లబ్ధిదారుల మంజూరు అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ,ఈ. డబ్ల్యూ.ఎస్,కాపు,మేదర,కుమ్మరి వంటి కులాలు వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని, ఎంపికైన లబ్ధిదారులు యూనిట్లు తప్పనిసరిగా ఏర్పాటుచేసుకొని కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అన్నారు. సింగరాయకొండ మండలంలో 463 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటిలో 71 మంది స్వయం ఉపాధి రుణాలు పొందేందుకు అర్హులుగా ఎంపిక చేయడం జరిగిందని,వీటికి 1కోటి 69 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కులాలు సంబందించిన జనాభా ప్రాతిపదికన రుణాలును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ భూమిలో కాంప్లెక్స్ నిర్మాణం ఎలా చేస్తారు

**- తహశీల్దార్ రవి నాయక్**



**బల్లికురవ, మార్చి 1, ప్రభాతవార్త**

ప్రభుత్వ భూమిలో వ్యాపార సముదాయాలు ఏ విధంగా నిర్మిస్తారని తహశీల్దార్ రవి నాయక్ ఆక్రమణ దారులను ప్రశ్నించారు. శనివారం మరో కాంప్లెక్స్ నిర్మాణం కోసం స్థలాన్ని చదును చేస్తున్న సమయంలో పాత్రికేయుల ఫిర్యాదుతో రెవెన్యూ సిబ్బంది స్థలంలో కొలతలు నిర్వహించారు. సర్వే నెంబరు 807లో 2007వ సంవత్సరంలో బల్లికురవ మండలంలో ప్రింట్ మీడియా ప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం నివేశన స్థలాలు మంజూరు చేసింది. బల్లికురవ, సంతమాగులూరు రహదారికి ఆనుకొని ఈ స్థలాలు ఉండటం, 1983లోనే రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వానికి స్థలాలు అందజేసిన వారు తమ స్థలాలు ఉన్నాయంటూ పాత్రికేయుల స్థలాల ముందు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ప్రయత్నించడంతో తహశీల్దార్ పై విధంగా స్పందించారు .గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇదే స్థలంలో నిర్మాణం చేపట్టిన కాంప్లెక్స్ సముదాయాన్ని నిలిపివేయించారు. తిరిగి కూటమి ప్రభుత్వం రావడంతో అప్పుడు నిలిపివేసిన నిర్మాణాన్ని ఇప్పుడు పూర్తి చేస్తున్నారు. పనిలో పనిగా ఆ పక్కనే స్థలంలో కూడా మరో వ్యాపార సముదాయం నిర్మించాలని తలంపుతో స్థలాన్ని, చదును చేస్తుండటంతో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. తహశీల్దార్ రవి నాయక్, డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ప్రహర్లు, మండల సర్వేయర్ చంద్ర, నక్కబొక్కలపాడు పంచాయతీ కార్యదర్శి మీరావలి తదితరులు తహశీల్దార్ సమక్షంలో రికార్డు ఆధారంగా కొలతలు తీశారు. ఈ కొలతలు ప్రకారం ఇచ్చిన స్థలం పోను కొన్ని అడుగుల స్థలం మాత్రమే మిగిలింది. దీంతో కాంప్లెక్స్ ఎలా కడతారంటూ తహశీల్దార్ ప్రశ్నించారు. సోమవారం ఆర్అండ్బి అధికారులను పిలిపించి కొలతలు నిర్వహించి కాంప్లెక్స్ నిర్మాణ దారులకు నోటీసులు అందజేయడం జరుగుతుందని తహశీల్దార్ రవినాయక్ అన్నారు.

# ఘనంగా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బల్లికురవ,మార్చి 1, ప్రభాతవార్త**




స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.హనుమంతరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పూర్తి చేసుకుని పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయికి ఎదుగుతున్న విద్యార్థులు తమ గ్రామాలు గర్వపడే స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల భావి జీవితాల కోసం ప్రభుత్వం అందజేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తల్లిదండ్రులకుగౌరవాన్ని చేకూర్చిన వారు అవుతారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇంకా పలువురు ఉపాధ్యాయులు నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా మారుతూ సమాజం గర్వించే స్థాయిలో తమ సొంత గ్రామాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవిడ్పాల్ సంపతి శ్రీనివాసరావు, అచ్యుతమోహన్,నటరాజ,సునీత,వెంకటరావు, శ్రీకాంత్,బొప్పుడి శ్రీనివాసరావు, రవీంద్ర మాట్లాడారు.

# గొట్లగట్టులో పశువ్యాధి నియంత్రణ కార్యక్రమం

**కొనకనమిట్ల, మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలోని గొట్లగట్టులో శనివారం పశువైద్యాధికారిణి వి.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి, బ్రూసెల్లోసిస్ వ్యాధి టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి మాట్లాడుతూ 4 నెలల నుంచి 8 నెలల వయసు గల పెయ్య దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు, 4 నెలల పైబడిన పశువులన్నింటికిగాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామంలో ఈనెల 1 నుంచి 30వరకు జరుగుతుందని, ప్రతి గ్రామ పంచాయతీలో టీకాలు అందుబాటులో ఉన్నాయని, అన్ని గ్రామ పంచాయతీల్లో ఉన్న పశుసంవర్ధకశాఖ సహాయకులతో గాలికుంటు, బ్రూసెల్లోసిస్ టీకాలు వేయించుకోవాలని పశుపోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిటాల సుబ్బయ్య, పరిటాల లక్ష్మణ, పరిటాల లక్ష్మీ, మైలమూరి ఏడుకొండలు, పోలసాని నారాయణరెడ్డి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మీ, పశువైద్య సహాయకులు బరిగే శ్రీనివాసులు, మేఘవత్ శివాజీ నాయక్, ఆఫీస్ సబార్డినేట్ కాసు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# సామాజిక భద్రత కూటమి లక్ష్యం - ఎమ్మెల్యే ఉగ్ర

**వెలిగండ్ల, మార్చి 1, ప్రభాతవార్త**



సామాజిక భద్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మండలం లోని గుడిపాటిపల్లి సహా పలు గ్రామాలలో పర్యటించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్యంలో బిడ్డలకు ఏ తల్లిదండ్రి భారం కాకూడదని గొప్ప సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలంలో పలు విడతలుగా పెంచిన మొత్తాన్ని ఒకే విడతలో పెంచి అవ్వ తాతలకు ఒకటో తారీకు నేరుగా అందజేసే విధంగా గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలమేంద్ర భూపాల్రెడ్డి, మండల రైతు అధ్యక్షులు నేనుగా కాశయ్య, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కంభంరూరల్, మార్చి 1, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మార్చి 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కంభం పట్టణంలోని సంగా వీధి అంగన్ వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ చెంచులక్ష్మీ, అంగన్ వాడీ కార్యకర్త భారతిలు చిన్నారుల తల్లులను కేంద్రానికి ఆహ్వానించి మహిళా దినోత్సవ వేడుకల విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు శారదా, పద్మ, లక్ష్మీ, చిన్నారుల తల్లులు, అంగన్ వాడీ చిన్నారులు, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం

**అద్దంకి , మార్చి 1, ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో కాకాని జడ్పిహెచ్ స్కూల్ విద్యార్థులకు, రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో స్థానిక విజయ్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల వైద్యులు డాక్టర్ వెలగా జగన్ మోహన్ రావు, డాక్టర్ గాయత్రిలు ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం ఎస్సిహెచ్ గురవయ్య అధ్యక్షత వహించిన, ఈ సందర్భంగా మాట్లాడుతూ దంత సమస్యలున్న విద్యార్థులకు డాక్టర్లు పరీక్షించి, తగు జాగ్రత్తలు, సూచనలిచ్చారు. విద్యార్థులందరికీ టూత్ బ్రష్, పేస్ట్, బిస్కెట్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎ.జి షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ యు.దేవపాలన, విద్యా జ్యోతి చంద్రమౌళి, ఊటుకూరి రామకోటేశ్వరరావు, దివాకర్ దత్తు, కాకర్ల వెంకటేశ్వర్లు, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భవనేశ్వరి, శ్రీవిద్య, పిడి విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామకృష్ణ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**రాచర్ల, మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలోని ఒద్దులవాగుపల్లి పంచాయితీ మేడంవారిపల్లి గ్రామంలో శనివారం రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. గండు మోహన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. రామకృష్ణ పరమహంస భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామకృష్ణ బోధనలు, వాటిపై ఉపన్యాసాలను పెద్దలు వివరించగా విన్నారు. రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా గండు పార్వతమ్మ రామరాజు మరియు ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగోలు నారాయణ, మూల చిన్న వెంకట రెడ్డి, శివ దండూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు నిధులు కేటాయించాలి

**- రైతు సంఘం కార్యదర్శి వీరారెడ్డి**



**త్రిపురాంతకం, మార్చి 1 ,ప్రభాతవార్త**

రాష్ట్రబడ్జెట్లో పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేలకోట్లు కేటాయించి పశ్చిమ ప్రాంత ప్రజల జీవనాడి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరంరెడ్డి డిమాండ్ చేశారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం శనివారం రైతు సంఘం యర్రగొండపాలెం కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఈ ప్రాంతానికి సంజీవని అయిన వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఎదుగుదల కావాలంటే వ్యవసాయం అభివృద్ధి జరగాలని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి నిర్మాణం జరగాలంటే రూ.2వేలకోట్ల రూపాయలు నిధులు కేటాయించాలన్నారు. నిర్వాసితులకు ఇవ్వవలసిన నిధులే వెయ్యికోట్లు అవసరమని ప్రముఖ పత్రికల్లో వస్తున్న మాట వాస్తవమని అన్నారు. అలాంటప్పుడు నిర్వాసితులకు, మరమ్మతులకు ఇచ్చిన బడ్జెట్ ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ప్రముఖ పత్రికలలో 309కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అధికారులు, ప్రభుత్వం పున: సమీక్ష చేసుకుని రూ.2వేలకోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం జిల్లాలోని పుల్లలచెరువు, దోర్నాల ప్రాంతాలలో వెయ్యి అడుగులు వేసినా నీళ్ళు పడని పరిస్థితులు చూస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలమీద నమ్మకం లేదా ? లేకపోతే ఈ ప్రాంత ప్రజలు ఏమైపోతే మాకేమిలే అని ఉన్నారా ? అని ప్రశ్నించారు. నమ్మకం ఉంటే బడ్జెట్లో సరిపడా నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. వెంటనే పున: సమీక్ష చేసుకుని నిధులు కేటాయించాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజలున ఏకం చేసి ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులుకోటయ్య,అల్లాబక్ష,శ్రీను,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రాణాలు కాపాడండి

**- వికలాంగుల సంఘం అధ్యక్షుడు దమ్ము అంజయ్య**



**బల్లికురవ, మార్చి 1, ప్రభాతవార్త**

రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు వాళ్ళవి. అప్పటి దాకా అల్లారు ముద్దుగా పెంచుకున్న చిన్నారికి వాళ్ల స్థాయికి మించి ప్రమాదకర వ్యాధి ధరి చేరింది. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో దాతల సహాయం కోసం మండలంలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన బొంతా శ్రీవల్లి(9) 15 రోజుల నుంచి బ్రెయిన్ ట్యూమర్, బ్రెయిన్ ఇన్ఫెక్షన్ అనే వ్యాధితో గత 15 రోజులుగా వైద్య శాలలో ఆక్సిజన్ విత్ స్ట్రక్చర్ మీద చావు బతుకుల మీద పోరాడుతుంది. ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల వరకు ఖర్చు అయినవి. ప్రస్తుతం విజయవాడలోని రెయిన్ బో హాస్పిటల్ నందు సీవియర్ కండిషన్లో ఉంది. రోజుకి సుమారు లక్ష రూపాయలు వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెబుతున్నారు. మరో 15 రోజులు వైద్యశాలలో చికిత్స అందాల్సి ఉంది. మొత్తం 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెబుతున్నారు. చిన్నారి తల్లిదండ్రులైన బొంతా ఏసుబాబు, దివ్యభారతి రోజు వారి కూలీ చేసుకునే వారు. కూతురి ప్రాణాలు నిలిపేందుకు సహాయం చేయాల్సిందిగా రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నారు. ఫోన్పే నెంబరు 7997246303, 9010298154.

# ప్రముఖ కార్డియాలజిస్టు ఇంకొల్లు రాక

**బల్లికురవ, మార్చి 1, ప్రభాతవార్త**



ఒంగోలులోని కిడ్నీ, వైద్యశాల నందు గత ఐదు సంవత్సరాలుగా గుండె సంబందిత వ్యాధుల రోగులకు విశేష సేవలందించిన డాక్టర్ కే.శ్రీధర్ బాబు ఇప్పుడు ఇంకొల్లులోని పర్చూరు రోడ్డులో గల శ్రీనివాస డయాగ్నోస్టిక్స్ నందు తన సేవలు అందించనున్నారు. ప్రతి నెల మొదటి ఆదివారం, మూడో ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉంటారని కార్యాలయ వర్గాలు తెలియజేశాయి. ఈ అవకాశాన్ని ఇంకొల్లు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని తాళ్లూరి రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# తొలి రోజు పరీక్షకు 20 మంది గైర్హాజరు

**బల్లికురవ, మార్చి 1, ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల్లో తొలి రోజు 20 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. పరీక్షలకు స్థానిక కళాశాలవిద్యార్థులతో పాటు వలపర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు, వలపర్లలోని ఉన్నత పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు , అదేవిధంగా స్థానిక స్వూరిభాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులు 135 మంది హాజరు కావాల్సి ఉందని పరీక్షల చీఫ్ రవీంద్ర తెలియజేశారు. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నామని వివరించారు.

# మద్దిపాడులో మహిళా వారోత్సవాలు

**మద్దిపాడు, మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ సీఐ శ్రీకాంత్ బాబు మద్దిపాడు పోలీసు స్టేషన్లో పలు పాఠశాలల విద్యార్థులతో పాటు మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ రోజు నుంచి వారం రోజుల పాటు మహిళా దినోత్సవ వారోత్సవాలు జరుగుతాయని ఆయన తెలిపారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ లు గురించి అవగాహన కల్పించారు. మద్దిపాడు పోలీసు స్టేషన్ ఓపెన్ హౌం లా ఉంటుందని, మీకు ఎవరి వలన అయినా సరే ఇబ్బందులు జరిగిన మీ ముందు అన్యాయం జరుగుతున్న సరాసరిగా పోలీసు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్సై మహిళా హోంగార్డుతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**మద్దిపాడు, మార్చి1, ప్రభాతవార్త**

స్థానిక కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శనివారం మద్దిపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మొత్తం 187 మంది విద్యార్థులకు గాను 166 మంది విద్యార్థులు హాజరు కాగా 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ప్రవీణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కరవాది ప్లస్ టు రాఘవ ఒకేషనల్ జూనియర్ కాలేజీలకు పరీక్షా కేంద్రంగా మద్దిపాడు కళాశాల కేటాయించారని ఆమె తెలిపారు.

## కుటుంబ సమేతంగా రంగస్వామిని దర్శించుకున్న అప్పిశెట్టి

**రాచర్ల, మార్చి 1, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయశంకర్ కుటుంబ సమేతంగా శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు అప్పిశెట్టి దంపతులచేత స్వామివారికి పూజలు చేయించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా అప్పిశెట్టి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల సమేతంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. శనివారం తన పెళ్లిరోజు కావడంతో భార్య,పిల్లలతో కలిసి ఇలా స్వామివారి సన్నిధిలో గడపడం స్వామివారు నాకు ఇచ్చిన వరమని అన్నారు. జీవితకాలమంతా ప్రజా సంక్షేమం కోసం దేశ సుభిక్షం కోసం స్వామివారి ఆశీస్సులు కోరుకుంటూ ఆయన కృపకు పాత్రుడను అవుతానని అన్నారు. రంగస్వామి ఆలయంలో నేడు పెళ్లిరోజు జరుపుకున్న అప్పిశెట్టికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితులు, అభిమానులు శ్రేయోభిలాషులు పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్న భోజనాల్లో కొత్త మెనూ అమలు చేయాలి : ఎంఈఓ శ్రీనివాసులు

**కంభం రూరల్, మార్చి 1, ప్రభాతవార్త**



డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాల్లో నూతన మెనూను శనివారం నుండి అనుసరించాలని కంభం మండల విద్యాశాఖాధికారి - 2 శ్రీనివాసులు అన్నారు. కంభం పట్టణంలోని అర్బన్కాలనీలోని స్థానిక ఉర్దూ పాఠశాలలో శనివారం ఆయన మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, రికార్డులు ఆర్వో ప్లాంట్ పనితీరును పరిశీలించి భోజనాలను రుచి చూశారు. పాఠ్య ప్రణాళికలు, సిలబస్, రాతపుస్తకాలు, వర్క్ బుక్స్, విద్యార్థుల హాజరు పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిఆర్పి మురళీమోహన్, పాఠశాల ఉపాధ్యాయుడు మహమ్మద్ రఫీ, పాఠశాల ఆయా, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న రంగస్వామిలో వేలం పాటలు

**- ఆలయ ఈవో రమేష్**



**రాచర్ల, మార్చి 1, ప్రభాతవార్త**

మండలంలోని జెల్లివారి పుల్లలచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం లో వ్యాపార విక్రయాలు నిర్వహించుకునేందుకు ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి బి రమేష్ శనివారం తెలిపారు. వేలంపాటల్లో పాల్గొని హక్కులు దక్కించుకున్న వారు ఈనెల 30వ తేదీ నుండి 2026 ఉగాది ముందురోజు వరకు అనగా ఒక సంవత్సరం వ్యాపార విక్రయాలు నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు. తలనీలాలు ప్రోగుచేసుకునేందుకు రూ.5లక్షలు, టెంకాయలు అమ్ముకునేందుకు లక్షరూపాయలు, కొబ్బరిచిప్పలు ప్రోగు చేసుకునేందుకు రూ.25వేలు, ఐస్క్రీమ్ అమ్ముకునేందుకు రూ.10వేలు, నీటి గుండం వద్ద ఫోటోలు తీసుకునేందుకు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని ఈ ఐటమ్లకు సంబంధించి మాత్రమే వేలంపాటలు జరుగుతాయని తెలిపారు. దేవాదాయ శాఖ ఆదేశాలకు లోబడి వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని పాటలో పాల్గొనేవారికి ఆలయంతో ఎలాంటి లావాదేవీలు, బకాయిలు ఉండకూడదన్నారు. తలనీలాలు, టెంకాయల వ్యాపారాలకు సంబంధించి ఈ ప్రొక్యూర్మెంట్ షీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలంపాటలు జరుగుతాయని, కొబ్బరి చిప్పల ప్రోగు, ఐస్క్రీమ్ అమ్మడం, గుండంవద్ద ఫోటోలు తీసుకునే వ్యాపారాలకు షీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలంపాటలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఒరిజనల్ ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్సు కాపీలు మరియు ఒరిజనల్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలన్నారు. పూర్తి వివరములకు 7013429148 సెల్ నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

# మహిళకు పింఛన్ మంజూరు చేస్తాం

**కంభం రూరల్, మార్చి 1 ,ప్రభాతవార్త**



పింఛన్ రాలేదని బాధపడుతున్న మహిళ వద్దకు వెళ్ళి టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకట శ్రీను వెంటనే స్పందించారు. ప్రస్తుతము ఆన్లైన్ పోర్టల్ అందుబాటులో రాలేదని, త్వరలో లాగిన్ వచ్చిన వెంటనే మండలంలో మొట్టమొదటి పింఛన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందని, ఏ చిన్న సమస్య వచ్చిన తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా కూటమి ప్రభుత్వం బడ్జెట్

**- కంభం మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు బాదం కిషోర్**



**కంభం రూరల్, మార్చి 1, ప్రభాతవార్త**

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సిఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రజల ఆకాంక్షలను బడ్జెట్లో పొందుపరిచారని గిద్దలూరు నియోజకవర్గ కంభం మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు బాదం కిషోర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్పై కంభం మండల బిజెపి అధ్యక్షులు బాదం కిశోర్ స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలనేది ఎంతో గొప్ప విప్లవాత్మక నిర్ణయమని అన్నారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలనే నిర్ణయం హర్షణీయమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చారని రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారన్నారు. మొత్తం బడ్జెట్లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యం, విద్యకు కేటాయించారన్నారు. బిసిల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్లో పెద్దపీట వేశారని, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారని, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు.

## సెలవు దినములలో సైతం పన్నులు చెల్లించుకోవచ్చు

**- నగర పంచాయితీ కమీషనర్ ఐ శ్రీనివాసులు**



**గిద్దలూరు, మార్చి 01, ప్రభాతవార్త**

గిద్దలూరు నగర పంచాయితీ, పట్టణ ప్రజలు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఇంటిపన్నులు, ఖాళీస్థలం పన్నులు, నీటి పన్నులు చెల్లించువారి సౌకర్యార్థం సెలవు దినములు అనగా ఆదివారం, పండుగ సెలవు దినములలో సైతం నగర పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ద్వారా కట్టించుకోబడతాయని నగర పంచాయితీ కమీషనర్ ఐ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా నగరపంచాయితీ, గిద్దలూరు పట్టణ పరిధిలోని పన్నులు చెల్లింపుదారులు ఈ సదావకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### ఘనంగా శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలు

**గిద్దలూరు, మార్చి 1, ప్రభాతవార్త**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను గిద్దలూరు పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం, అన్నదాన కార్యక్రమం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి కళ్యాణం, స్వామివారి రథోత్సవం, కూచిపూడి, కోలాటం మొదలగు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాలుపంచుకున్న ప్రతిఒక్కరికి ఆలయ కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు,ఆలయ అర్చకులు,సిబ్బంది ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

### నూతన వధువరులను ఆశీర్వదించిన కృష్ణకిశోర్ రెడ్డి

**రాచర్ల, మార్చి 1, ప్రభాతవార్త**



మండలంలోని ఒద్దులవాగుపల్లి గ్రామంలో అన్నపురెడ్డి కోటేశ్వర్ రెడ్డి కుమార్తె కళ్యాణి వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణకిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించి ఆయన వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన కృష్ణకిశోర్ రెడ్డికి స్థానిక తెలుగుదేశం నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,గ్రామసర్పంచ్ అన్నపురెడ్డి సుబ్బలక్ష్మమ్మ, స్థానిక పెద్దలు ఘన స్వాగతం పలికారు.

## వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలు




**మద్దిపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
ఇసుజు వాహనం మోటారు సైకిల్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు ఒంగోలు నుండి అద్దంకి వెళ్తున్న తాటి అజయ్‌కుమార్ మరో వ్యక్తి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా వెనుక నుంచి ఇసుజు వాహనం అతి వేగంగా మోటారు సైకిల్‌ను వెనుక నుండి ఢీకొనడంతో మోటారు సైకిల్ పై నుండి ఇద్దరు వ్యక్తులు ఎగిరి కింద పడ్డారు. వారిలో తాటి అజయ్‌కుమార్‌కు తలపై తీవ్ర గాయాలు కాగా స్థానికులు హైవే పెట్రోలింగ్ పోలీసులకు తెలపగా ఘటనా స్థలానికి హైవే పెట్రోలింగ్ పోలీసులు చేరుకొని, హైవే అంబులెన్స్ లో గాయపడిన వ్యక్తిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కాగా ఇసుజు వాహనం నడుపుతున్న కనుమూరి శ్రీహరిరావును మద్దిపాడు పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**మద్దిపాడు, మార్చి1, ప్రభాతవార్త**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గుండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల ప్రభాకరరావు అన్నారు. శనివారం మద్దిపాడు మండలంలో గుండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండ్లపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మండవ ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పల్లకి పద్మకుమారి పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పొదుపు పథకాలలో ప్రధాన భూమిక పోషించి కుటుంబ ఉన్నతికి పాటుపడాలన్నారు. మహిళలు ఇంటిని చక్కదిద్దటంలో మంచి ప్రావిణ్యం కలిగి ఉంటారన్నారు. ప్రధానోపాధ్యాయులు మండవ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలు అల్లికలు ఎంబ్రాయిడరి వర్క్ సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హసనాబాద్‌లో రైతులకు అవగాహన



**పెద్దదోర్నాల, మార్చి1, ప్రభాతవార్త**
దోర్నాల మండలంలోని హసనాబాద్ గ్రామంలో శనివారం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి జవహర్ లాల్ నాయక్ రైతులకు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి అవగాహన కల్పించి ప్రతి రైతు ఈ సంఖ్య నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం ద్వారా అమలు అయ్యే పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయ పనిముట్లు, సూక్ష్మ పోషకాలు, ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం, సున్నా వడ్డీ రుణాలు ఇలాంటి పథకాలు రావాలంటే తప్పనిసరిగా నమోదు సంఖ్య చేసుకోవాలని రైతులకు తలెఇపారు. కావున ఇప్పటికి నమోదు చేసుకొని రైతులు మీ యొక్క రైతు సేవా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పట్టా దారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**- మరోసారి వైద్యశాలలో తనిఖీ ఎమ్మెల్యే కందుల**



**మార్కాపురం, మార్చి 1, ప్రభాతవార్త**
రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలనిమార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. శనివారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలను రెండవ సారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వైద్యశాలతో పాటు పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి రోగులతో కలిసి అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న థైరాయిడ్, ఐసీయూ కేంద్రాలను చిన్న పిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి అవసరాల గురించి వైద్యులతో చర్చించారు. మార్కాపురం డివిజన్ కేంద్రానికి ఏరియా వైద్యశాలగా ఈ వైద్యశాల ప్రధానమని ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. నియోజకవర్గంలోని చుట్టు పక్క ప్రాంతాలతో పాటు పక్క నియోజకవర్గాల నుండి కూడా ప్రజలు వైద్య సేవలు నిమిత్తం ఈ వైద్యశాలకు వస్తుంటారని, వారికి అన్ని రకాల సేవలు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. తాగునీటి వసతి విద్యుత్ సౌకర్యం రోగులకు అందించే భోజన సౌకర్యం, తదితరాల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. తాను తరచూ వైద్యులను సందర్శిస్తుంటానని ఎలాంటి ఇబ్బంది లేకుండా రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సేవలను అందించాలని సూచించారు. వైద్యశాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**- నేను అందుబాటులో ఉంటా**



**యర్రగొండపాలెం,మార్చి 1,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గకేంద్రంలో శనివారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాయర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హజరైనారు. సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తాను ఎల్లవేళ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 60వేలకు పై గారికార్డుస్దాయిలో తెలుగుదేశం పార్టీ సబ్యతం కార్డులు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు గ్రామాలలో ప్రతి ఒక్కరికి కార్డు చేరావేయడంతో పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమం అభివృద్ధి గురించి తెలియపరచాలని ఆయన అన్నారు. వైసిపి 5సంవత్సరాల ప్రభుత్వంలో వెలుగొండ ప్రాజెక్టు కోసం ఎందుకు పాదయాత్ర చేయలేదు చంద్రశేఖర్ జగన్‌రెడ్డిని పిలుచుకొనివచ్చి వెలుగొండ పూర్తి అయింది అన్ననువ్వు ఆరోజు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి ఎందుకు ఇవ్వలేదు అని ఆయన అన్నారు. నిర్వాసితులను జైళ్లలో పెట్టి ప్రాజెక్టు జాతికి అంకితం చేసామని పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా గెలిచావు. దమ్ముంటే అసెంబ్లికి వెళ్లి నియోజకవర్గం సమస్యలపై మాట్లాడు మా టిడిపి కార్యకర్తలు నీతికి నిజాయితీకి నిదర్శనం అన్నారు. నేను నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృదికోసం కృషి చేస్తానని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరిసుబ్బారావు, మంత్రునాయక్, శనగా నారాయణరెడ్డి, కామేపల్లివెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, కాకర్ల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన గూడూరి ఎరిక్షన్‌బాబు



**యర్రగొండపాలెం,మార్చి 1,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరానగర్‌లో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిదిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హజరై పంపిణీ చేశారు. ఈ సదర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉదయం 10 గంటలకే నియోజకవర్గంలో 90% పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు, వేగినాటి శ్రీను, పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్, షేక్. వలి, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా మొక్కలు పెంపకం



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం వద్ద శనివారం నాడు పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 30 మొక్కలను ఈ సందర్భంగా నాటారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఎం.రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యం కోసం అశువులు బాసిన మాదిగ అమరులకు నివాళులు



**మార్కాపురం, మార్చి 1, ప్రభాతవార్త**
ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమాలను నడిపి పోరాటంలో అశువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వృధా కావని ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎంవీపీహెచ్, ఎంఎస్ఎఫ్ నా ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో అమర మాదిగల చిత్రపటాలతో పూలమాలలు వేసి వారి త్యాగ్యాలను తెలియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ అధ్యక్షుడు పందిటి కాశీరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నాడు జరిగిన ఉద్యమాలు యావత్ జాతిలో జాగృతిని లేపిందని, ఆ ఉద్యమ స్ఫూర్తి విజయం వైపు పరుగులు తీస్తుందని అన్నారు. నాటి అలుపెరగని ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన మాదిగ సోదరులందరూ ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మార్కాపురం అధ్యక్షుడు ఎలివేరా కిషోర్ తర్లుపాడు మండల అధ్యక్షుడు బాబు మాదిగ, ఉద్యోగ సంఘ నాయకులు సంజీవయ్య, సురేషన, శ్యామ్, నగేష్, గాలేబు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వానికి తెలుగుదేశం ప్రభుత్వానికి బేరీజు చేసి చూడండి

**- ఎమ్మెల్యే కందుల**



**మార్కాపురం, మార్చి1 , ప్రభాతవార్త**
అభివృద్ధిలో అభ్యున్నతిలో గత ప్రభుత్వానికి ప్రసుత్త తెలుగుదేశం ప్రభుత్వానికి బేరీజు చేసి చూడాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 34, 35వ వార్డులలో ఆయన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేసిందని అన్నారు. పోకడలకు పోయిన జగన్ ప్రభుత్వం సకాలంలో ఉద్యోగులకు జీతాలు వృద్దులకు పెన్షన్లను ఇవ్వలేకుండా పోయిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌బాబు ఇలా నేతృత్వంలో ఒకటో తేదీ ఉదయం 7 గంటలు సమయానికి 100 శాతం పెన్షన్లను అందించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతామని చెప్పి ప్రజలకు నిలువున దగా చేసి విడతల వారీగా పెంపుదలతో ఐదు సంవత్సరాల సమయానికి తీసుకున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకే సారి వేయి రూపాయలు అని పెంచుతూ అర్హులందరికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. గతి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఎనిమిది నెలల కాలం పట్టిందని, ఇకపై అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ కూడా ఆలోచననాత్మకంగా అద్భుతంగా ఉందని జీర్ణించుకోలేని జగన్ పార్టీ విమర్శలకు దిగి బురదజల్లుతున్నారని అన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలులోకి వస్తాయని మరిన్ని వినూత్న పథకాల రూపకల్పన కూడా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నారాయణరావు , టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, మైనార్టీ నాయకులు పటాన్ ఇబ్రహీం, కొప్పుల శ్రీను, ఎం.వెంకటరెడ్డి, మైనార్టీ యువ నాయకులు నూరుల్లా, గఫూర్, నాలి కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించే బడ్జెట్

**- సీఎం చంద్రబాబు దార్శనికత, సమర్థతతో రాష్ట్ర బడ్జెట్**

**- ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు, మార్చి 1, ప్రభాతవార్త**
సీఎం చంద్రబాబు దార్శనికత, సమర్థతతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు, సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. వైసీపీ విధ్వంసానికి చికిత్స చేసేలా బడ్జెట్ రూపొందించారని పేర్కొన్నారు. పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని ఈ బడ్జెట్‌తో రాష్ట్రం సస్యశ్యామలమవుతుందన్నారు. వ్యవసాయ బడ్జెట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు తగ్గించే చర్యలు చేపట్టింది. బడ్జెట్ ర్యాంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి, బాటలు వేసేదిగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే విధంగా ఉంది. సూపర్‌సిక్స్ హామీల అమలుకు తగిన కేటాయింపులు జరిపారు. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తుంది. తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. గ్రామీణాభివృద్ధికి భారీ కేటాయింపులు ద్వారా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటుంది. జలజీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతోమేలు చేకూరుతుంది.

**రాష్ట్ర బడ్జెట్లో గుంటూరుఛానల్‌కు నిధులు కేటాయింపుపై**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు**

గుంటూరు ఛానెల్ విస్తరణ, ఆధునికీకరణ కోసం టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్యలోనే బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించింది. త్వరాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పనులను పూర్తిగా నిలిపివేసింది. మళ్లీ తాజాగా కూటమి ప్రభుత్వం నూతనంగా డీఆర్‌లు తయారు చేయించి, నిధులు కేటాయింపులు చేసింది. రాష్ట్రంలో అధికాంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికి గుంటూరు ఛానల్ రూ.100 కోట్లు భూ సేకరణకు, విస్తరణకు రూ.300 కోట్లరూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించారు. ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్, నారాలోకేష్ నిమ్మల రామానాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

## మహిళా సహాయ కేంద్రాన్ని సందర్శించిన ఆర్జీయూకేటీ

**- ఒంగోలు మహిళా విభాగ బృందం**



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడు పోలీసు స్టేషన్లో గల మహిలా సహాయ కేంద్రాన్ని ఒంగోలు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ మహిళా విభాగ కేంద్రం మేధ బృందం సందర్శించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. మొబైల్ ఫోన్ వినియోగం, మానడం తదితర వాటిపై విద్యార్థులు అవగాహన కల్పించారు. పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టారు. రాబోయే మహిళా దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మహిళా సహాయ కేంద్రం నిధులు, వాటి పర్యవేక్షణ తదితర వాటిపై సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు ఆర్జీయూకేటీ కళాశాల విద్యార్థినీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీయూకేటీ ఒంగోలు ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ చైర్‌పర్సన్ అక్కల పావని, పీడీ లావణ్య, కళాశాల విద్యార్థినీలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో జిల్లాలో ప్రధమ స్థానం



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
జిల్లా స్థాయిలో మండల పరిషత్‌కు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో సంతనూతలపాడు మండలం ప్రధమ స్థానంలో నిలిచింది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లా స్థాయిలో సంతనూతలపాడు మండలం జిల్లాలో మండల పరిషత్‌కు చెందిన గ్రామాల్లో 93.63 శాతం సాధించి ముందంజలో నిలిచినట్లు సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు. సంతనూతలపాడు మండలంలో 6706 లబ్దిదారులకు సంబంధించి 6279 మందికి రెండు కోట్ల 87 లక్షల 31500 రూపాయలకు గాను రెండు కోట్ల 67 లక్షల 48 వేల రూపాయలను ఈనెల 1వ తేదీ శనివారం సాయంత్రం 5గంటలకు సచివాలయ సిబ్బంది ఇంటింటా పర్యటించి అన్ని వర్గాల లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మున్సిపాలిటీలను కలుపుకుంటే సంతనూతలపాడు మండలం రెండో స్థానంలోనిలిచినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను కృషి చేసిన కార్యదర్శిలు, సచివాలయ సిబ్బందికి సంతనూతలపాడు ఎంపీడీఓ సురేష్‌బాబు అభినందనలు తెలిపారు.

## నేరాలు, కేసులు, చట్టాలపై విద్యార్థినీలకు అవగాహన



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్‌టీజింగ్, ఫోక్సో కేసులు, చట్టాలు తదితర వాటిపై ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఒంగోలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం జరిగిన విద్యార్థినీలకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా పోలీసు స్టేషన్ నందు జరిగే ప్రజల సేవలపై సీఐ శ్రీకాంత్‌బాబు వివరించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు మహిళా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఈ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించాఉ. ఉమెన్ హెల్ప్ డెస్క్ వాటి సేవలు తదితర వాటిపై బాలికలకు ఉమెన్, ఏఎస్సై ఎం.వెంకటలక్ష్మీ, ఉమెన్ హెచ్ జి.వెంకట పద్మావతిని వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై వారు తెలియజేశారు.

## పేద వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అంచలంచలుగా పేద వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు లభించనున్నట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు నగర పాలక సంస్థ 42వ డివిజన్ శాంతినగర్‌లో శనివారం నాడు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేద వర్గాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ఒక్క సారిగా 3000 రూపాయల పెన్షన్‌ను 4వేల రూపాయలు మేరకు పెంచి తన వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఒక్క సారిగా వెయ్యి రూపాయలు పెన్షన్‌ను పెంచడం ఎంతో హర్షదాకయమని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలో కష్ట కాలంలో కూడా కూటమి ప్రభుత్వం మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామంలో పలు సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వివరించారు. దీనిపై ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కమీషనర్ వెంకటేశ్వరరావుకు తగు చర్యలకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సూచనలు ఇచ్చారు. మొదట ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్నమిట్ట పరిధిలోని 42వ డివిజన్ శాంతి నగర్‌కు శనివారం విచ్చేయగా 42వ డివిజన్ జనసేన పార్టీ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, ఈశ్వరరావు దంపతులు బొకే అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, టీడీపీ నేత మాజీ వైస్ ఎంపీపీ వాసేపల్లి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ విరం గోవిందు, 42వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, టీడీపీ జనసేన నాయకులు పేర్నమిట్ట పవన్, కందుకూరివాసు, బత్తులశ్రీనివాసరావు, మట్టిగుంటచిరంజీవి, పి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన వితంతు పింఛన్లు పంపిణీ



**సంతనూతలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో నూతన వితంతు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను శనివారంనాడుపంచాయతీకార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్, టీడీపీ అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమ్మూర్తి, టీడీపీ ఆర్యవైశ్య నాయకులు బియ్యపు రామదాసు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మొదటిగా సంతనూతలపాడు మెయిన్ రోడ్డులో జి.లక్ష్మీ కుమారికి నూతన వితంతు పెన్షన్‌ను పంపిణీ చేశారు. సంతనూతలపాడు మండలంలో 9 నూతన వితంతు పెన్షన్లను ఆయా వితంతువులకు ఆయా గ్రామ కార్యదర్శిలు పంపిణీ చేశారు. సంతనూతలపాడులో జరిగిన ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ నాగార్జునరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న, టీడీపీ నేతలు మట్టా పోలిశెట్టి, వేమా అంకంశెట్టి, శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను, అత్తను హత్యచేసిన ముద్దాయిని పట్టుకున్న పోలీసులు



**మార్కాపురం రూరల్, మార్చి 1, ప్రభాతవార్త**
పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయం నందు శనివారం హత్యకేసులో సుమారు 8నెలల నుండి తప్పించుకుని తిరుగుతూ, వేములకోటగ్రామంలో వరుస హత్యలు చేసి, ప్రజలను భయాందోళనలకు గురి చేసిన ముద్దాయి రేళ్ళ శ్రీనుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసిన సందర్భంగా డిఎస్పి యు నాగరాజు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి యు నాగరాజు మాట్లాడుతూ రేళ్ళ శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు, అనే అతను గతంలో అనగా తేదీ 2023 మార్చి 14న అర్ధరాత్రి తన భార్య సునీతపై అనుమానంతో ఆమెను వేములకోట గ్రామంలోని తన అత్తగారి ఇంటిలో రోకలి బండతో హత్యచేసి జైలుకు వెళ్ళాడని తెలిపారు. బెయిల్‌పై బయటకు వచ్చిన రేళ్ళ శ్రీను తన అత్త కన్నెసాని నారాయణమ్మ తనభార్య రేళ్ళ సునీతను, తనతో కాపురానికి పంపించకుండా అడ్డుపడుతూ తనతో గొడవపెట్టుకుని తననను తిడుతుందనే కోపంతో మరియు తన పిల్లలకు తల్లిలేకుండా అనాథలుగా చేసిందనే కోపంతో ముద్దాయి ఆమెపై విపరీతమైన పగ పెంచుకొని 2024 జూన్ 30వ తేదీ అర్ధరాత్రి వేములకోట గ్రామంలోని తన ఇంటిలో నిద్ర పోతుండగా తన అత్త నారాయణమ్మను ఉద్దేశపూర్వకంగా కత్తితో విచక్షణా రహితంగా నరికి హత్య చేసి పారిపోగా మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో పైన తెలిపిన హత్య కేసు నమోదు కాబడిందని తెలిపారు. ముద్దాయి గ్రామంలో వరుస హత్యలు చేయడంతో గ్రామస్తులు భయబ్రాంతులకు గురై రాత్రిళ్ళు గ్రామస్తులకు కంటిమీద కునుకు లేకుండా చేసినాడని తెలిపారు. మహిళలపై జరిగిన మరియు జరుగుతున్న హత్యనేరాలను మరియు దాడులను అరికట్టుటలో భాగంగా ఇలాంటి నేరాలను చేసి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిలను పట్టుకోవడానికి మరియు ఇలాంటి కేసులలో పురోగతి విషయంను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పర్యవేక్షణలో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సిఐ పి సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై పి అంకమరావు వారి సిబ్బందితో బృందాలుగా ఏర్పడి కేసు పూర్వపరాలు వెలికి తీసి నేరస్తుడి గురించి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా టెక్నాలజీ ఆధారంగా ముద్దాయి చెన్నై, పూణె, షిరిడి, నాసిక్, కాశి, వేములవాడ, రామేశ్వరం, తిరుత్తి ప్రాంతాలలో తిరుగుతున్నట్లు, ఈ క్రమంలో ముద్దాయి శ్రీశైలం నుండి త్రిపురాంతకం వెళుతున్నట్లుగా రాబడిన సమాచారం మేరకు దేవరాజు గట్టుపై ఓవర్ బ్రిడ్జి వద్ద పోలీస్ బృందాలు కాపు కాచి చాకచక్యంగా ముద్దాయిని అదుపులోకి తీసుకుని 2025మార్చి 01వ తేదీ మధ్యాహ్నం 13.15గంటలకు అరెష్టు చేయడం జరిగిందని తెలిపారు. ముద్దాయిని శనివారం రిమాండ్ నిమిత్తం మార్కాపురం ఏజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరచాల్సి ఉందని తెలిపారు. ముద్దాయి రేళ్ళ శ్రీనును అరెష్టు చేయడంలో ప్రతిభ చూపిన మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి యు నాగరాజు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి సుబ్బారావు, మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ పి అంకమరావు, పోలీస్ సిబ్బంది ఏఎస్సై ఎస్‌కె జిలాని, ఏఎస్ఐ డి శ్రీనివాసరావు, పోలీసులు పి వెంకటేశ్వర్లు, జె అరుణగిరి, జి వెంకటేశ్వర్లు, బి ఆంజనేయులులను జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

## కంభం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కంభం రూరల్, మార్చి 1 ,ప్రభాతవార్త**
మార్చి 8వ తేదీ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, మార్కాపురం డిఎస్పి యు నాగరాజు పర్యవేక్షణలో వారం రోజులు మహిళా సేఫ్టీ వీక్‌గా ప్రకటించారు. అందులో భాగంగా శనివారం పోలీస్ మరియు మహిళలకు, విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోగల మహిళా సహాయ కేంద్రం మహిళలకు ఏదైనా అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వెంటనే వారికి ఒక ప్రత్యేకమైన గదిని ఏర్పాటు చేసి అందులో మహిళా కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి వారికి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వీటన్నింటిని గురించి శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమంలో మహిళలకు మరియు విద్యార్థినీలకు తెలియజేయడం జరిగింది.

## రెండు బైక్‌లు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు



**కురిచేడు, మార్చి 1, ప్రభాతవార్త**
ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన కురిచేడు మండలం పొట్లపాడు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. దొనకొండ మండలం భూమనపల్లికి చెందిన దారా గోపి కుటుంబ సభ్యులతో మిరప కాయల కోతకు కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి కూలిపని కోసం వచ్చాడు. పని ముగించుకున్న తరువాత ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా రైల్వే బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. దీంతో గోపి తలకు తీవ్ర గాయమైంది. స్థానికుల సమాచారం మేరకు కురిచేడు 108 సిబ్బంది, పైలెట్ వెంకటయ్య, ఈఎంటీ యోహానులు క్షతగాత్రుడికి ప్రధమ చికిత్స చేసుకుంటూ వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 90 శాతం పైగా పింఛన్లు పంపిణీ



**పొన్నలూరు, మార్చి 1, ప్రభాతవార్త**
మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మొదటి రోజు 90శాతం పైగా పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత తెలిపారు. మండలంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డి.వరలక్ష్మి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పైరెడ్డిపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన మేరకు పింఛన్ పెంచడంతో పాటు ఒకటో తేదీ లబ్దిదారుని ఇంటి దగ్గరికి వెళ్లి ఇవ్వడంతో పాటు ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సందేశం వినిపించడం జరుగుతుందని అన్నారు. మండలంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పై శ్రీరామ్

**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**



జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో కనిగిరి ఎస్పై శ్రీరామ్ స్థానిక ఇంటర్మీడియట్ కాలేజీల్లోని పరీక్షా కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతి వాతావరణంలో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు నిరభ్యంతరంగా పరీక్షలు రాయడానికి పోలీసు సిబ్బంది సహకారం అందించనున్నారని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించవచ్చని సూచించారు.

## ఇంటింటికే రేషన్ సరుకుల పంపిణీ తప్పనిసరి

**- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక పథకంగా అమవుతున్న ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థను ఖచ్చితంగా అమలు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో మొబైల్ రేషన్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, సరుకుల స్టాక్ వివరాలు పరిశీలించి పంపిణీ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన కార్డుదారులతో నేరుగా మాట్లాడి, సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతుంది. ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయా అని వివరాలు తెలుసుకున్నారు. రేషన్ వాహనాల నిర్వాహకులు పట్టణంలోని ఒకే చోట వాహనాన్ని నిలిపివేసి సరుకులను పంపిణీ చేయకుండా, ప్రతి ఇంటికి వెళ్లి సరఫరా చేయాలని సూచించారు. అలాగే బియ్యం నిల్వ ఉంచుకుని లబ్దిదారులతో వేలిముద్ర వేయించి నగదు వసూళ్లు చేసే అక్రమ చర్యలు వెలుగులోకి వస్తే సంబంధితులపై ప్రభుత్వ కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పథకం యొక్క ఉద్దేశం పూర్తిగా అమలవడానికి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

## కనిగిరి మున్సిపాలిటీలలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ

**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ అధికారులతో కలిసి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రజా సంక్షేమమే పరమావధిగా పథకాలను అమలు చేయడంలో ముందంజలో ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధిలో పాటు కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపీ వాణిజ్య విభాగం నాయకులు దర్శి వెంకట సుబ్రహ్మణ్యం (యువరాజ్), కొబ్బరి బోండాల సుబ్బారావు, షేక్ రెహమాన్, షేక్ మస్తాన్‌బాబు, షేక్ ఫయాజ్ (రీటా), తాజుద్దీన్, నాయబ్ రసూల్, ఖాదర్ భాషా, తనుంగిన్, జాన్ భాషా, బిలాల్ హబీబుల్లా, మాజీ వార్డు మెంబర్ రాచగుళ్ళ మోహన్, అబ్దుల్ ఖాదర్, అంజి నాయుడు, నాగేశ్వరి, రబ్బాని, పుల్లారావు, అజయ్, బ్రహ్మం, ఆసిఫ్, రాము పూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు లబ్దిదారులకు పింఛన్ మొత్తాలను అందజేసి ఈ పథకాల ద్వారా పేద వార్గలకు ఆర్థిక సహాయం అందుతుందని, వారి జీవన స్థితిగతులు మెరుగుపడతాయని నాయకులు తెలిపారు.

## బేటీ బచావో- బేటీ పడావో నినాదాలతో సైకిల్ ర్యాలీ

**కనిగిరి, మార్చి 1,ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కనిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంచర్లవారిపల్లిలో శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సరోజిని, సూపర్‌వైజర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బేటీ బచావో, బేటీ పడావో, ఆడ పిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే నినాదాలతో విద్యార్థులు ర్యాలీలతో పాల్గొన్నారు. ఈసందర్భంగా సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహిళలు అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగుతున్నారు. విద్యను అభ్యసించడం ద్వారా మీ భవిష్యత్తును మెరుగుపరుచుకోండి అని విద్యార్థులకు సూచించారు. తదుపరి కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆడ పిల్లల పేరున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎంపీఎస్ పార్వతి, సుమతి, పాఠశాల ఇన్‌ఛార్జీ హెచ్ఎం విజయలక్ష్మి, డి.అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు కళ్యాణి, సరస్వతి, సుజాత, రవికుమారి, సత్యవతి, మల్లేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**- మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్**

**కనిగిరి, మార్చి 1, ప్రభాతవార్త**



ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ పవిత్ర నెలలో ఉపవాస దీక్షలు పాటిస్తూ, అల్లాహ్ అనుగ్రహాన్ని పొందేందుకు కృషి చేస్తారని అన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలకు ప్రతీక అని అభిప్రాయపడ్డారు. ముస్లింలు ఈ నెలను అత్యంత పవిత్రంగా భావిస్తూ ప్రతి రోజు ఐదు సార్లు ప్రార్థనలు నిర్వహిస్తారని, ఈనెలలోనే అల్లాహ్ తన దూత ద్వారా ఖురాన్‌ను ప్రపంచానికి అందించారని తలెఇపారు. మానవత్వం, పరస్పర ప్రేమ, సామాజిక సేవకు రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు, కుటుంబ సభ్యులు ఆనందంగా, ఐక్యంగా రంజాన్ మాసాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పాఠశాల

**కొత్తపట్నం మార్చి 1. ప్రభాతవార్త**



విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల పునాది వంటిదని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఆశించిన స్థాయిలో ఎదుగుదల ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి అన్నారు. శనివారం 10 వ తరగతి ఫేర్వెల్ ఫంక్షన్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉదయం సరస్వతీ విగ్రహం వద్ద సరస్వతి చిత్రపటంకు పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులు విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని కోరుకున్నారు. విద్యార్థులచే కూడా పూజా కార్యక్రమం నిర్వహించారు. సెక్షన్ల వారీగా గ్రూప్ ఫోటో తీయించడం జరిగింది. మధ్యాహ్న భోజనం అనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. బాలికలు వేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కువమంది విద్యార్థులు ఉన్న స్కూలుగా గుర్తింపు ఉందని, ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఫేర్వెల్ ఫంక్షన్ చేయలేదని, ఈసారి ఛాలెంజ్ గా తీసుకొని ఉపాధ్యాయులు సహాయ సహకారాలతో ఫేర్వెల్ ఫంక్షన్ నిర్వహించా మని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవ తరగతిలో పాఠశాల ఫస్ట్ సాధించిన విద్యార్థికి గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణకుమార్ 10,000 రూపాయలు బహుమతి ఇస్తానని సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, ఫంక్షన్ ఆర్గనైజర్ శరత్ చంద్ర, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అద్దంకికి జలజీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు

**బల్లికురవ, మార్చి 11, ప్రభాతవార్త**



గ్రామాలకు రక్షిత తాగునీటి సరఫరా ప్లాంట్ల నిర్మాణం, పైపు లైన్లు, ఇంటింటికికుళాయిలు, సమకూర్చడం వంటి పనుల నిమిత్తం అద్దంకి నియోజకవర్గానికి జలజీవన్ 57.47 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పల్లెల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా పేదలకు మంచినీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేక పోయారని అప్పులు, అక్రమాలు, ప్రజలకు తిప్పలు తప్ప మరో ఊసులేకుండా సాగిన వైకాపా అయిదేళ్ల పాలనలో జగన్ చివరకు జలవజీవన్ మిషన్ జీవం కూడా తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఏ సమస్య లేనందున త్వరలోనే జలజీవన్ మిషన్ లక్ష్యాలు చేరుకుంటామని, పల్లె పండుగలో చేపట్టిన అన్ని కార్యక్రమాల ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చుతామని మంత్రి పేర్కొన్నారు.

## పేదల జీవన ప్రమాణాల మెరుగుదలే మా లక్ష్యం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**



దర్శి మండలం కొత్తపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ. ఈసందర్భంగా కొత్త పల్లి గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అంద జేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామ రహదారి అభివృద్ధి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామంలోని నాయకులు, మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎంపీడీఓ కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పంచాయతీ సెక్రటరీ సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని అద్దకంఞ రోడ్డు లోని శ్రీ పద్మావతి కళ్యాణ మండ పం పక్కన పేలప్రోలు చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారం భోత్సవ కార్యక్రమంలో దర్శి నియో జకవ్ద టీడీపీ ఇన్‌ఛారీన గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ప్రయోజనాన్ని ఇచ్చే అంబులెన్స్‌ను అందించే దాతృత్వం అందరికి ఆదర్శం. సంపాదన ధ్యేయంగా ఉన్న ఈ కాలంలో ప్రజల కోసం, తన గ్రామం, చుట్టూ ఉన్న తన వారి కోసం ఏదో చేయాలన్న ఒక మంచి సంకల్పంతో దర్శి ప్రజలకు ఉచిత అంబులెన్స్‌ను అందించిన ట్రస్టు అధినేత మంచినేని శ్రీనివాసరావు- మాధవిలు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఝాన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటిరెడ్డి, ఎస్పై మురళి, మన్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య,, టీడీపీ నాయకులు దారం సుబ్బారావు, తెలుగు యువత అధ్యక్షులు చిన్న, నాయకులు పాల్గొన్నారు.

## కూటమి బడ్జెట్ అంతా అంకెల గారడి - పుట్లూరి

**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం, కేటాయింపులు శూన్యం అంతా అంకెల గారడి, అభూత కల్పన దశ దిశ లేని పస లేని బడ్జెట్ అని పుట్లూరి కొండారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, దర్శి నియోజకవర్గ నాయకులు పుట్లూరి కొండారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్ణ పుల్లారెడ్డి, తాళ్లూరు మండల అధ్యక్షులు కొప్పుల సాయి, కృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లో మహిళలకే ఓపెన్ హౌస్

**ముండ్లమూరు, మార్చి 1, ప్రభాతవార్త**



మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ఉత్తర్వులు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల నిర్వహనలో భాగంగా ముండ్లమూరు పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ముండ్లమూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులను ముండ్లమూరు పోలీసు స్టేషన్‌కు ఆహ్వానించి, పోలీసు స్టేషన్ నిర్వహణ, మహిళా ఫిర్యాదు దారులు, బాధితులు పట్ల పోలీసులు చేసిన ప్రత్యేకమైన ఏర్పాట్ల గురించి అందుబాటులో ఉన్న మహిళా చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై వై.నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**



మహిళా దినోత్సవం సందర్భంగా 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే వార్షిక కార్యక్రమాలలో భాగంగా దర్శి జడ్పీ గర్ల్స్ హైస్కూల్ నందు కిషోర బాలికలకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ సీహెచ్ భారతి, ఎంఈఓ-2 రమా దేవి, సూపర్‌వైజర్ అనురాధ, హెచ్ఎం ఖాదర్ మస్తాన్‌వలి, స్కూల్ టీచర్స్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ మృతవీరుల సంస్మరణ సభ

**దర్శి, మార్చి 1, ప్రభాతవార్త**



దర్శి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాటం సాధనకై అశువులు బాసిన మాదిగ మీతవీరుల సంస్మరణ సభ ఎమ్మార్పీఎస్, మాదిగ ఉద్యోగ సంఘం దర్శి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మాదిగ మృతవీరుల సంస్మరణ సభ నియోజకవర్గ ఇన్‌చార్జీ గూడూరి యోగేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి శేషయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, కంభంపాటి జోసెఫ్, అట్లూరి రామారావు, ఉసిరిపాటి అంకయ్య,వరికుంట్ల విజయ్‌కుమార్, గూడూరు బాల గురవయ్య పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి

**నాగులుప్పలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**



భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి వివేకానంద సేవా సమితి ఉప్పుగుండూరు వారి ఆధ్వర్యంలో ఈదుమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు పోలూరి శంకరరావుఅధ్యక్షతన నిర్వహించారు. తొలుత శ్రీరామకృష్ణ పరమహంస చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సేవాసమితి వ్యవస్థాపకులు కామిశెట్టి శంకరరావు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందల యొక్క గురుశిష్యుల సంబంధాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రమ్మారెడ్డి, సాంబశివరావు, జి.శ్రీనివాసులు, బి.శ్రీనివాసరెడ్డి, కే.శంకరరావు, స్వర్ణలత, సుబ్బమ్మ, కల్పనా కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

**చీరాల టౌన్, మార్చి1, ప్రభాతవార్త**



విద్యార్థినీ, విద్యార్థులలోని సృజనాత్మకత శక్తిని వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని చీరాల డీఎస్పీ మొహ్మద్ మొయిన్ పేర్కొన్నారు. చీరాల విజ్ఞాన భారతి పాఠశాల ఆవరణలో శనివారంజాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్కే కరిముల్లా అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఆయన ప్రసంగిస్తూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల వలన విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరిగి భావి శాస్త్రవేత్తలు తయారై సమాజాభివృద్ధికి తోడ్పడగలరన్నారు. అదే విధంగా విద్యార్థులు తయారు చేసిన అమరావతి స్మార్ట్ సిటీ,ఫైర్ రొబోటిక్, గ్యాస్ లికేజీ డిటెక్టర్ వంటి ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయంటూ విద్యార్థులను అభినందించారు. సభలో మరో ముఖ్య అతిథిగా చీరాల ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో శ్రమించి ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకిస్తూ ఉంటే సమాజానికి మంచి శాస్త్రవేత్తలు తయారై దేశానికి పేరు తెచ్చే విధంగా నోబెల్ బహుమతులు పొందగలరనే ఆశా భావం వ్యక్తం చేశాఉ. 300 ప్రదర్శనలు తయారు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేజర్ డాక్టట్ టి.రోశయ్య, ఎం.బ్రహ్మయ్య, జి.సుబ్బారావు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ అసమానతలపై ధైర్యంగా ముందుకు సాగాలి

**- పోలీసు స్టేషన్ అంటే భయం వీడి పోలీసులను సోదరాభావంగా భావించాలి**

**పామూరు, మార్చి1, ప్రభాతవార్త**



మహిళలు సమాజంలో జరుగుతున్న అసమానతలపై ధైర్యంగా ప్రశ్నించి ముందుకు సాగాలని అప్పుడే సమసమానత్వం నెలకొంటుందని సీఐ భీమానాయక్ తెలిపారు. పోలీసులు అంటే విద్యార్థులు, మహిళలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, మీకు అన్ని వేళలా అండదండలుగా అన్నదమ్ముల వలె ప్రవర్తించి మీ ఆపత్కాల పరిస్థితుల్లో వెన్నంటి ఉండి అండదండలుగా ఉండే వారే పోలీసులు అని ఆయన తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఇంటర్, డిగ్రీ, పదో తరగతి విద్యార్థులకు పోలీసు స్టేషన్ యొక్క పనితీరు, రిసెప్షనిస్టు, కంప్యూటర్ ఆపరేటర్, రైటర్, ఎస్పై పనితీరుపై విద్యార్థులకు విశదీకరించారు. మహిళలకు ధైర్యమే పెట్టుబడిగా భావించాలన్నారు. పాఠశాల ప్రాంతాల్లో జరిగే ప్రతి విషయాన్ని నిఘా నేత్రాలతో ఎప్పటికప్పుడు పోలీసు స్టేషన్‌లో పర్యవేక్షిస్తున్నామని, సీసీ కెమెరాల పరితీరుపై వివరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని, ముందుగా విద్యార్థినులు తమ వైపు తప్పు లేకుండా చూసుకుని స్టేషన్‌కు వచ్చి నిర్భయంగా తప్పు చేసిన వారిపై ఫిర్యాదు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. టీనేజీలో యువతకు ఆకర్షితులై చిన్నారులు చేస్తున్న తప్పిదాలు వారి కుటుంబాల్లో చిచ్చురేపుతున్న సంఘటను వివరించారు. ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు ముందుకు సాగాలని, ఒక ఐపీఎస్, ఐఏఎస్, డాక్టర్ అయి తల్లిదండ్రుల ఆకాంక్షలను తీర్చాలన్నారు. తమపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో ఆలోచించుకోవాలని వివరించారు. మహిళలు శిక్షార్హులైతే జైలులో ఉండే విధానం గురించి వివరించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి మహిళ విద్యార్థులు నిర్భయంగా తమకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు, వారికి అవసరమైన వసతులను కూడా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. మహిళలకు పూర్తి భద్రత కల్పించే విషయంలో పోలీసులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. ప్రతి విద్యార్థి ధైర్య సాహసాలతో ముందుకు సాగాలని, అది మేమిచ్చే భరోసాగా భావించాలని, పోలీసులు ఎప్పుడు మహిళలకు అండగా ఉంటారని సీఐ తెలిపారు.

## విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును సన్మానించిన ఆకుపాటి

**పామూరు, మార్చి1, ప్రభాతవార్త**



ఓ శుభకార్యానికి పామూరు విచ్చేసిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ప్రముఖ న్యాయవాది కొప్పల సుబ్బరాయుడు కుమారుడు యువ పారిశ్రామిక వేత్త కొప్పల సురేష్‌లను సన్మానించిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి సురేష్ ఘనంగా సన్మానించారు. పార్టీలో యువత ముందుకు సాగాలని, అందుకు తాను చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో యువతకు ఉపాధికి అవకాశాలు మెండుగా కల్పిస్తున్నారని, అందుకు ఆకర్షితలమై వైసీపీ నుంచి టీడీపీలో చేరామని, రానున్న రోజుల్లో ఎన్డీఏ కూటమి తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని తెలిపారు. కలిశెట్టి అప్పలనాయుడును కలుసుకోవడం తన పూర్వ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. వీరిని సన్మానించిన వారిలో నీరుకట్టు నాయబ్ రసూల్, మధు, రామ్మూర్తి, చంద్ర, ఇండ్లా నరసింహులు, గాడి మాలకొండయ్య, అచ్చమ్మ తదితరులు ఉన్నారు.

## టీడీపీ సభ్యత్వం కలిగి ఉండటం ఎంతో లాభదాయకం

**- ఏఎంసీ చైర్మన్ యారవ**

**పామూరు, మార్చి1, ప్రభాతవార్త**




టీడీపీ సభ్యత్వ ఐడీ కార్డు కలిగి ఉండటం ఎంతో లాభదాయకమని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలో 25 పంచాయతీల్లో ఇటీవల చేపట్టిన టీడీడీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన ఐడీ కార్డులను శనివారం నుంచి మండలంలో కార్యకర్తలకు అందజేశారు.ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ టీడీపీ అంటే ఒక బ్రాండ్ అంటే అందులో సభ్యులుగా చేరడం తన పూర్వ జన్మ సుకృతంగా భావించాలన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబం సంతోషంగా ఉండాలంటే ఈ కార్డు తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ అమీర్, వాణిజ్య విభాగం నాయకులు తడికమళ్ళ వెంకట సుబ్బారావు, వార్డు మెంబరు పిడుగు శ్రీనివాసులు, బూత్ కమిటీమెంబరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

**చీరాల టౌన్, మార్చి 1, ప్రభాతవార్త**



చీరాల రూరల్ ఈపురుపాలెం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఈపురుపాలెం జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ నందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చీరాల డీఎస్పీ మొయిన్ మాట్లాడుతూ 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ ఆదేశానుసారం, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఉత్తర్వులు మేరకు గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈపురుపాలెం బాయ్స్ హైస్కూల్ ఆవరణంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపులో పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి, గ్రామ సచివాలయంలో పని చేస్తున్న మహిళా పోలీసులకు, పోలీసులకు, ఈపురుపాలెం పరిధిలో ఉన్న ప్రైవేటు స్కూల్ విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని ఈనెల 8వ తేదీ వరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపులో గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ జాన్ పాల్, డాక్టర్ శైలజలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల ట్రైనింగ్ డీఎస్పీ అభిషేక్, చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఈపురుపాలెం ఎస్పై చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గోశాలకు రూ.2వేలు అందజేత

**చీరాల, మార్చి 1 ,ప్రభాతవార్త**



ఎన్ఆర్అండ్‌పీఎం చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుడు మురహరిశెట్టి శివ అచ్యుతరావు పుట్టిన రోజు సందర్భంగా శ్రీకృష్ణ గోశాల వారికి గోవుల ఆహార నిమిత్తం రూ.2వేలు అందజేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం నిర్మించిన చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహం పైన గొడుగు లేనందు వలన, వానకు తడిసి, ఎండకు ఎండి విగ్రహం పగుళ్లు వస్తుంది. అందువల్లన విగ్రహం పైన స్లాబ్ ఏర్పాటు చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఆలోచన వచ్చింది. పూర్వ విద్యార్థులను కూడా కొంత మందిని కలుపుకొని సుమారు రూ.50వేలు వరకు వసూళ్లు చేశారు. ఆదివారం 17వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ చే కొబ్బరికాయ కొట్టించి, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పని ప్రారంభించ నున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ దారగుళ్ళ గురు ప్రసాద్, దోగుపర్తి వెంకట సురేష్; నారాయణమూర్తి, డాక్టర్ నాగేశ్వరరావు, చెన్న నారాయణ, జీవై ప్రసాద్, సాంబశివరావు, పూర్ణా,చింతా రమేష్, రవిచంద్ర, సిద్దాంతి, వాకింగ్ మిత్రులు పాల్గొన్నారు.

## నేటి నుండి మహిళా వారోత్సవాలు - ఎంపీడీఓ మహాలక్ష్మీ

**నాగులుప్పలపాడు, మార్చి 1, ప్రభాతవార్త**



మహిళా వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో మార్చి 1 నుండి 8వ తేదీ వరకు మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహాలక్ష్మీ తెలిపారు. తొలుత గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేదింపులు ఫోక్సో కేసులు మితిమీరిన వేదింపులు తదితర అంశాల గురించి పదో తరగతి విద్యార్థులకు వివరించారు. సమాజంలో మహిళలు పాత్ర ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్‌వాడీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**టంగుటూరు, మార్చి 11, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం ఎం.నిడమానూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా లబ్దిదారులు కొంత మంది ఇంటి వద్ద లేకపోవడంతో వారు పొగాకు గ్రేడింగ్ వద్ద ఉండగా, నేరుగా వారి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన ఎం.నిడమానూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ సుబ్బాయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# మజీద్‌ల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్యపనులు, మౌలిక వసతులను చేపట్టాలి

## -కమిషనరు పులి శ్రీనివాసులు



**గుంటూరు కార్పొరేషన్,మార్చి 1,ప్రభాతవార్త :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో రంజాన్ పండుగ సందర్భంగా మసీద్ ల వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు, మౌలిక వసతుల కల్పన చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శనివారం టెలి కాన్ఫరెన్స్ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రతి రోజు మసీదుల వద్దకు అధిక సంఖ్యలో ప్రార్ధనల కోసం వస్తారని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. మసీదుల వద్ద నీటి సదుపాయం, వీధి దీపాల ఏర్పాటు ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మసీదుల వద్ద పారిశుధ్య సమస్యలు గుర్తిస్తే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 08632345103కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# పవిత్ర రంజాన్ మాసంలో సహాయ సహకారాలు అందించండి : కలెక్టరు ఎస్.నాగలక్ష్మీ

**గుంటూరు ,మార్చి 1,ప్రభాతవార్త :** నేటి నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా మైనార్టీస్ సంక్షేమశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో గల మసీదుల పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు,నమాజ్ సమయంలో విద్యుత్ ఆటంకం లేకుండా వీధి లైట్లను ఏర్పాటుచేయాల్సిందిగా విద్యుత్ శాఖ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది.సహరి,ఇఫ్తార్ సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.2025ఏడాది రంజాన్ పండుగను ఆటంకం లేకుండా మండల,జిల్లాస్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# 3నుండి సీనియర్ ఇంటర్ పరీక్షలు



**తెనాలి, మార్చి 1 (ప్రభాతవార్త) :** రెండువేల ఇరువైనాలుగు విద్యా సంవత్సరంలో విద్యార్ధులు అభ్యశించిన తరగతులకు పరీక్షలు నిర్వహించే కార్యాచరణలో జూనియర్ ఇంటర్ విద్యార్ధుల పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. విద్యా సంవత్సరంలో నేర్చుకున్న విజ్ఞానాన్ని పరీక్షల ద్వారా వ్యక్తం చేసి, తమ ప్రతిభను చాటుకుంటూ మరో తరగతికి వెళ్ళేందుకు విద్యాశాఖ నిర్వహించే పరీక్షల పర్వం మొదలైంది. ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో జూనియర్ ఇంటర్ విద్యార్ధులకు శనివారం సెకండ్ లాంగ్వేజ్ పేపర్‌తో పరీక్షలు ప్రారంభమైనాయి. పట్టణములోని 12కళాశాలలో జూనియర్ ఇంటర్ విద్యార్ధులు పరీక్షలకు హాజరయ్యారు. ఆయా కళాశాల ముందు ఏర్పాటు చేసిన హాల్ టికెట్ నెంబర్లను చెక్ చేసుకుని సకాలంలో పరీక్ష కేంద్రానికి వెళ్ళేందుకు విద్యార్ధులతో ఉచ్చుకత కనిపించింది. కొన్ని పరీక్ష కేంద్రాల వద్ద కొంత మంది విద్యార్ధినుల తల్లిదండ్రులు వారికి సహాయంగా వచ్చి ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హాల్ టికెట్ నెంబర్ బోర్డులను, పరిశీలించి, పరీక్ష హాలుకు పంపించే సమయంలో తగు సూచనలు చేశారు. జూనియర్ ఇంటర్ 4000మంది విద్యార్ధులు సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు హాజరైనట్లు అధికారుల నుండి అందిన సమాచారం. సోమవారం నుండి సీనియర్ ఇంటర్ విద్యార్ధులకు కూడా పరీక్షల కాలమే. జూనియర్ సీనియర్ ఇంటర్ తరగతులకు మొత్తం 8వేల మంది విద్యార్ధులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ కళాశాల విశ్వ జూనియర్ కళాశాల వివేక జూనియర్ కళాశాల వివేక విద్యార్ధులు తొలిరోజు పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 9గంటలకే పరీక్షా హాల్లోకి వెళ్ళాల్సిన విధంగా నిబంధనలు ఉన్న క్రమంలో మొదటిరోజు ఆయా కళాశాలలో పరీక్ష రాసే రూము నెంబర్, హాల్ టికెట్ నెంబర్, సరి చూసుకునే క్రమంలో ఆయా కళాశాల వద్ద కొంత టెన్షన్ వాతావరణం ఏర్పడింది.

# ఇంటింటి చెత్త సేకరణకు ప్రజలు సహకరించండి : జిల్లా పంచాయితీ అధికారి

**నరసరావుపేట టౌన్, మార్చి 1 ప్రభాతవార్త :** నకరికల్లు మండలంలో ఇంటింటి చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని జిల్లా పంచాయితీ అధికారి భాస్కర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో తడిచెత్త, పొడి చెత్త సేకరణ పై ఈవోపిఆర్‌డి కె.వి.శివప్రసాద్‌తో కలిసి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం అందుబాటులో ఉందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. గ్రామాలలో నూరుశాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలన్నారు. ప్రజా ఆరోగ్య సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, పంచాయితీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



**ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీపై సమావేశం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీపై పథక సంచాలకులు హీరాలాల్ సమావేశం నిర్వహించారు.వేసవి కాలంలో నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. బోరింగ్ సామాన్లను కొనుగోలు చేయాలన్నారు. సమావేశంలో ఈవోపిఆర్‌డి శివప్రసాద్, పిఆర్ఏఈ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల బలిదానాలు వృధాకానివ్వం

## -ఎమ్మార్పీఎస్ నాయకులు

తెనాలి, మార్చి 1 (ప్రభాతవార్త) : వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన వారి బలిదానాలు వృధా కానివ్వబోమని సంఘీయులందరికీ వర్గీకరణ ఫలాలు అందే వరకు ఉద్యమ స్పూర్తితో ముందుకు వెళతామని అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. స్థానిక చెంచుపేటలోని ఇందిరానగర్ కాలనీలోని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద శనివారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు చిలక కిరణ్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉద్యమంలో ప్రాణాలు బలిదానం చేసిన వారి త్యాగాలను ఆదర్శంగా చేసుకుని, సంఘీయ కుటుంబాలకు సమన్యాయం జరిగే వరకు ఉద్యమ స్పూర్తిని చాటుదామన్నారు. టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సోపాటి కిరణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది జైలు శిక్షలు అనుభవించారని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు తగు విధమైన న్యాయం చేయాలన్నారు. టిడిపి ఎస్సీ సెల్ నాయకులు బొబ్బిళ్ళపార్టీ ప్రసాద్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను వృధా పోనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సించుపేట ఎమ్మార్పీఎస్ నాయకులు తంగిరాల మరియదాసు, కొక్కిలిగడ్డ మనోజ్‌కుమార్, టిడిపి నాయకులు కొమ్ము వెంకటేశ్వర్లు, గాజులవర్తి సురేష్, పినపాటి రత్నరాజు, అత్తోట ప్రసాద్, కొవెరం సురేష్, గిరీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి కుటుంబ సభ్యుల కంటే కార్యాలయ సిబ్బందితోనే ఎక్కువ అనుబంధం : కమిషనరు



**గుంటూరు కార్పొరేషన్,మార్చి 1,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగి తన సర్వీస్ సమయంలో కుటుంబ సభ్యుల కంటే కార్యాలయ సిబ్బందితోనే ఎక్కువ అనుబంధం కల్గి ఉంటారని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అన్నారు. శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న జిఎంసి ఇంజినీరింగ్ విభాగ అటెండర్ షేక్ కాలేష ని కమిషనర్ చాంబర్లో అభినందించి, పిఎఫ్ బెనిఫిట్స్ చెక్ లు అందించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ షేక్ కాలేష ఆఫీస్ అటెండర్ గా 34 ఏళ్లపాటు సర్వీస్ చేశారని, ఉద్యోగ విరమణ అనంతరం మంచి ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం గడపాలని కోరుకుంటున్నామన్నారు. కాలేషకు కార్యాలయం నుండి అందాల్సిన గ్రాట్యూటీ, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేగంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగ సూపరిండెంట్ ని ఆదేశించామన్నారు.కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈ ఈ సుందరామిరెడ్డి, ఏఈలు వెంకటేశ్వరరావు, ప్రసాద్, సూపరిండెంట్ ఎస్ఎన్ ప్రసాద్, అకౌంటెంట్ నమత్ కుమార్ పాల్గొన్నారు.

# వార్షిక బడ్జెట్ ఖర్చులను శ్వేతపత్రం ద్వారా తెలియజేయాలి

## -గుమ్మా శ్రీనివాస్ యాదవ్,హైకోర్టు న్యాయవాది

**గుంటూరు విద్య,మార్చి 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 2025-25రాష్ట్ర బడ్జెట్ 3లక్షల కోట్ల మారు కను దాటడాన్ని,స్వర్ణాంధ్ర విజన్-2047 స్వాగతిస్తున్నానని హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు ఎలాగైతే చేశారో,.కేటాయించిన బడ్జెట్‌ను ఏ రంగానికి,ఏ విధంగా,ఎప్పుడెప్పుడు ఎంత ఖర్చు చేశారో మరియు గ్రాంట్లు,అప్పులు ఎక్కడ నుండి ఏవిధంగా,ఎంత మొత్తం వస్తున్నాయో,రాష్ట్రప్రభుత్వాలు గత సంవత్సరాల్లో చేసిన అప్పులకు వడ్డీలు ఎవరెవరికి ఎంత చెల్లిస్తున్నారో.రాష్ట్ర ఖజానాకు ఆదాయం ఏ రంగం నుండి ఏవిధంగా ఎంతెంత వస్తుందో,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమాభివృద్దికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా చేసే ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంతెంత వ్యయం చేస్తున్నారో మొదలగు వివరాలను ప్రతి ఏడాది రాష్ట్ర ప్రజలకు తెలుగు భాషలో శ్వేతపత్రం విడుదల చేసి వివరాలు మొత్తం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టు టెండర్లు ఎవరెవరికి ఏ నిబంధనలు అనుసరించి ఇస్తున్నారో వారి వివరాలను కూడా ప్రభుత్వ వెబ్ సైట్‌లో నమోదు చేయాలన్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జనవరి లో జాబ్ క్యాలండర్,డిఎస్సీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ప్రకటన చేయకపోవడం మరియు బడ్జెట్‌లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేకపోవడం వలన నిరుద్యోగులు మానసికంగా నిరాశ చెందారని చెప్పారు.ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్‌సి మరియు ఐఆర్ ప్రకటించాలని,వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని రూ.10వేలు వేతనం చెల్లించాలని చెప్పారు.గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ అమలు చేసే జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేయాలని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించే విషయంలో సత్వరం చర్యలు తీసుకోవాలని,ఇది ముగిసిన అధ్యాయం కాదని,రాష్ట్ర విభజన వలన ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల నష్టపోయిందని,ప్రత్యేకహోదా మన రాష్ట్రహక్కు అని, అవసరమైతే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి మరియు ప్రజా అభిప్రాయ సేకరణ చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించాలని సూచించారు.

# డొనేట్ ఫర్‌పూర్ స్వచ్ఛంద నేత్ర వైద్య సేవలకు విశేష స్పందన

**తెనాలి, మార్చి 1 (ప్రభాతవార్త) :** సామాజిక సేవా దృక్పదంతో స్వచ్ఛంద సేవా సంస్థలు స్పందిస్తున్న తీరు అభినందనీయమని లెఫ్టినెంట్ కల్నల్ జె.మోహన్ పేర్కొన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామంలో శనివారం జగజ్జీవన్‌రామ్ రీడింగ్ రూమ్‌లో డొనేట్‌ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో, ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, లెఫ్టినెంట్ కల్నల్ మహేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో యువత స్పందించడంతో పాటు సామాజిక సేవకు తగిన ఉపాధి కూడా అవసరమని, ఆ దిశగా యువత ప్రయత్నించాలన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యమని, అందుకు పాఠశాల విద్యార్ధులతో కలసి పని చేయడం మంచిదని సూచించారు. నేత్ర వైద్యులు డాక్టర్ మాధవిలత మాట్లాడుతూ కంటికి సంబంధించి అనేక సమస్యలు ఉంటాయని, వాటిలో ప్రధానంగా శుక్లాలు, నీటి కాసులు, కంటి చూపు మందగించటం వంటి సమస్యలు ఉంటాయన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు కనీసం ఏడాదికి ఒకసారైనా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ పూజిత మాట్లాడుతూ డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ప్రభాకరరాజు జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తనతో పాటు జొన్నలగడ్డ ఆదర్శ్, అనుపమ్, వారి మిత్ర బృందం సంస్థ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నట్లు చెప్పారు. సంస్థ అధ్యక్షులు ఎల్బి రాకేష్ మాట్లాడుతూ 2019లో ప్రారంభించిన సంస్థ నాటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వైద్య పరీక్షల అనంతరం మందులు, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి తెల్ల రేషన్ కార్డు ఉంటే ఆంధ్ర ప్రైమ్ హాస్పటల్స్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్య బృందం వెల్లడించారు. కార్యక్రమంలో జి.రోహిత్, ఎం.రాజ్‌కుమార్, ఎస్.వినయ్ కుమార్, వై.రవికిరణ్, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



# చిప్స్ ఫార్మశీ కళాశాల్లో అంతర్ ఫార్మసీ కళాశాలల పోటీల ముగింపు వేడుకలు

**గుంటూరు విద్య,మార్చి 1,ప్రభాతవార్త :** నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ వారి చేబ్రోలు హనుమయ్య ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జాతీయ విజ్ఞాన దినోత్సవం మరియు అంతర్ ఫార్మసీ కళాశాలల ఆటలపోటీలు దిగ్విజయంగా గత రెండురోజుల నుండి జరుగుతున్నామయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాదర తెలిపారు. మొదటిరోజున జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలతోపాటు సమాంతరంగా నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడల పోటీల్లో భాగంగా విద్యార్ధిని విద్యార్ధులకు ఫార్మాక్విజ్,కాంపౌండింగ్ డిస్పెన్సింగ్,కేస్ ప్రజంటేషన్ లతోపాటు కబడ్డీ,వాలీబాల్ త్రోబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి 600మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు విధ్యాదర తెలిపారు. కార్యక్రమాల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిధులుగా కిట్స్ ఇంజనరింగ్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు,ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ ముఖ్యఅతిధులుగా హజరయ్యారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో సైన్స్ విభాగం నందు మన దేశం ఉన్నత శిఖరాలను చేరుకుందని ,ప్రపంచంలో ఇతర దేశాలతో పోటీ పడుతూ ముందుకు దూసుకు వెళుతుందన్నారు.ఈ సందర్భంలో మన శాస్త్రజ్ఞులు సర్ సి.వి.రామన్ మరియు అబ్దుల్ కలాం వంటి వాళ్ళను స్మరించుకోవడం మన ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాము.మరోక అతిధి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞాన విద్యతో పాటు వ్యాయామ విద్య కూడా ఎంతో ముఖ్యం అని,ఈ రెండింటిని సమన్వయంగా స్వీకరించినప్పుడే విద్యార్థి అన్ని విధాల అభివృద్ధి చెందుతారని అన్నారు.



-జాతీయ విజ్ఞాన దినోత్సవం మరియు చిప్స్ స్పోర్ట్స్ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు ధృపపత్రాలను అతిధుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది,చిప్స్ కళాశాల విద్యార్ధులు వాలీబాల్ ప్రదమ, త్రోబాల్‌ద్వితీయ,కబడ్డీ ద్వితీయ స్థానాల్లో, హిందూ ఫార్మసీ కళాశాల వాలీబాల్ ద్వితీయ, ఎ.ఎం,రెడ్డి కళాశాల కబడ్డీ ప్రదమ స్థానాల్లో నిలిచాయి.కార్యక్రమానికి కన్వీనర్ డాక్టర్ జె.సుబ్బారావుతో పాటు ఇతర ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సిఎన్ శ్రీనివాస్,కళాశాల మెంబర్ గోపిచంద్,ఈ వేడుకలకు హాజరై సిబ్బందిని అభినందించారు.

# వైభవంగా ప్రారంభమైన మహాకుంభాభిషేక మహోత్సవాలు

గుంటూరు కల్చరల్,మార్చి 1,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ సమేత మహా కుంభాభిషేక మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూలవిరాట్‌లకు విశేషాభిషేకాలు,అర్చనలు,అలంకరణ జరిగాయి. టిటిడి ఆగమపండితులు మాల వ్యవంతం శ్రీనివాస దీక్షితులు,అగ్నిహోత్ర శోభనాచల లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో విష్వక్సే నారాధన, పుణ్యాహవచనం, మేదినిపూజ, వేదస్వస్తి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య అధ్యక్షత వహించారు.అష్టాక్షరి సంపత్‌కుమార రామానుజ జీయర్ స్వామి,బ్రహ్మనిష్ట నంద సరస్వతీస్వామి,బృందావన్ జీయర్‌స్వామి, భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు.ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి కుంభాభిషేక విశిష్టతను వివరించారు.సభలో అతిధులుగా మాజీ ఎంపి డాక్టర్ యలమంచిలి శివాజీ,రాష్ట్ర బిజెపి నాయకులు జూపూడి రంగరాజు,భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమాలను ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్ట ప్రభాకరరావు,సూర్యదేవర వెంకటేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.



# స్వచ్ఛ సంపద ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కలిగించాలి

## - డిఎల్‌పిఓ స్వరూపరాణి



**కొల్లివర,మార్చి 1 ప్రభాతవార్త:** పంచాయతీ అధికారులు స్వచ్ఛ సంపద ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కలిగించాలని డిఎల్‌పిఒ స్వరూపరాణి అన్నారు.శనివారం మండల పరిధిలోని మున్నంగి పంచాయతీ కార్యాలయాన్ని ఆమె తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన వ్యర్ధాలను కాల్చితే తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.తనిఖీలో ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవ్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి చేయాలి

## -డీఆర్‌డీఏ పిడి విజయలక్ష్మి



**కొల్లివర,మార్చి 1 ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాలు మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని డీఆర్‌డీఏ పిడి విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో యానిమేటర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఏరియా కోఆరినేటర్ ప్రమీలారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ వంద రోజుల పక్కా ప్రణాళికను పక్కాగా అమలు చేసి డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకు రావాలన్నారు.సమావేశంలో డిఆర్‌డిఏ ఎపిఎం రమాదేవి,సీసీలు విజయకుమార్,మధు,ఎంఎస్‌ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో అంధులకు ఆర్ధిక సాయం అందజేత

**కొల్లూరు, మార్చి ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా కొల్లూరు మండలం కొల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో అందులకు స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు రూ.55,570లు విరాళాలను సేకరించి చెక్కును శనివారం సాయంత్రం మూడు గంటలకు ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణ, పశ్చిమ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్‌పాల్, ప్రిన్సిపాల్ అనితకుమారి రాజన్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



# సత్తెనపల్లిలో నకిలీ లేబర్ ఆఫీసర్ హల్‌చల్



కిలీ లేబర్ ఆఫీసర్ అవతారంలో పట్టుబడిన కందుల వెంకయ్య (ఫైల్ ఫోటో)

**సత్తెనపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** పట్టణంలో నకిలీ లేబర్ ఆఫీసర్ శనివారం హల్‌చల్ చేశారు. నకిలీ ఆఫీసర్‌ను ముప్పాళ్ళ గ్రామానికి చెందిన కందుల వెంకయ్యగా గుర్తించారు. గత మూడు రోజుల నుండి వ్యాపారుల నుండి వెంకయ్య డబ్బులు వసూలు చేస్తున్నారు. వ్యాపారులు ఈ వ్యవహారాన్ని గమనించి లేబర్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సత్తెనపల్లి బస్టాండ్ ఎదురుగా ఉన్న షాపుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న సమయంలో అనుమానం వచ్చిన వ్యాపారులు నకిలీ ఆఫీసర్ వెంకయ్యను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇతను విలేఖరి నంటూ సైతం మోసాలు చేశారని పోలీసుల విచారణలో బయటకు వచ్చింది.

# కూటమి ప్రభుత్వంతోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి : మద్దిరాల



**పెదకూరపాడు, మార్చి 1 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంతోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా సెలూన్ షాపులు ఉన్న ప్రతి ఒక్క నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం హర్షణీయమన్నారు. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కి రూ.450 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఆదరణ పథకం కింద రూ.1000 కోట్లు బడ్జెట్‌లో నాయీ బ్రాహ్మణులకు వృత్తిపరమైన పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తారని మద్దిరాల గంగాధర్ తెలియజేశారు. సమావేశంలో కూరపాటి రఘురామయ్య, కొలిపాక చంద్రశేఖర్, సంజీవరావు, వక్కలగడ్డ విష్ణు నారాయణ, ప్రసాద్, ఆదిబాబు, నరసింహారావు, పెద్దకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖాధికారిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

**సత్తెనపల్లి, మార్చి 1 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో ఓ మండల విద్యాశాఖాధికారి-1 పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు శనివారం ప్రజా ప్రతినిధి ఒకరు ఫిర్యాదు చేశారు. దీనిపై గుట్టుగా విచారణ జరుగుతున్నట్లు సమాచారం. ఎన్నికల అధికారులు సదరు మండలానికి వచ్చి విచారణ చేపట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్ధికి పరోక్షంగా పూర్తిస్థాయిలో మండల విద్యాశాఖాధికారి సహకరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు నిజమైతే ఎన్నికల కమిషన్ వేటు వేస్తుందని మండల ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఊతం ఇచ్చేలా రాష్ట్ర బడ్జెట్



**రొంపిచర్ల, మార్చి1 ప్రభాతవార్త :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఊతం ఇచ్చేలా సియం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు.గత ప్రభుత్వం అన్నీ రంగాలలో ఆర్ధిక విధ్వంసం చేసిందన్నారు. రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టే విధంగా అన్ని రంగాలకు, సామాజిక వర్గాలకు, సామాజికవర్గాలకు న్యాయం చేసే విధంగా వారి అభివృద్ధికి బడ్జెట్ దోహదపడిందన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని వివరించారు. బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి ప్రతి విద్యార్థికి ఈ ఏడాది నుంచి తల్లికి వందనం అమలవుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రూ.20 వేల చొప్పున ఒక్కొక్క రైతుకు లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. అదే విధంగా ఆరోగ్యానికి భరోసానిస్తూ వైద్య ఆరోగ్యశాఖకు మెరుగైన నిధులను కేటాయించారని ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**మాచర్ల, మార్చి 1 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శనివారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం మొదటి సంవత్సరం, మార్చి 3 నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. శనివారం ఉదయం 8 గంటల నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులతో పరీక్షా కేంద్రాలు కిక్కిరిసాయి.

# టిఎన్‌టియూసి కార్యక్రమాలు అభినందనీయం : ఇన్‌చార్జీ విసి ఆచార్య గంగాధరరావు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి 1,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కమిటీ (టిఎన్‌టియుసి) చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఇన్‌చార్జీ విసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు.టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో రూపొందించిన 2025డైరీని శనివారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిఎన్‌టియుసి అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.రమణలను అభినందించారు.వర్సిటీ అభివృద్ధికి ఉద్యోగ సంఘాలు తమవంతు బాధ్యతలు నిర్వర్తించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.టిఎన్‌టియుసి నిరంతరం కార్యక్రమాలు చేసి వర్సిటీ పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేస్తుందని కొనియాడారు.కార్యక్రమంలో టిఎన్‌టియుసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకటరమణ,ప్రెసిడెంట్ వి.విష్ణుప్రసాద్,ఎన్ కోటేశ్వరరావు,వై.రాధాకృష్ణ,కావూరి శ్రీనివాసరావు,డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు,కార్యదర్శి ఎం.ప్రభాకర్,నేలకంఠేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

